



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 12 సంచిక : 236 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 1 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :236 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 1 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## పాత బిల్డింగ్ లు కనిపిస్తే.. ఈ నంబర్ కు ఫోటోలు, లొకేషన్ షేర్ చెయ్యండి




పెన్ పవర్ డెస్క్:హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలో శిథిలా వస్థకు చేరి ఎప్పుడు కూలిపోతాయో తెలియని ప్రమాదకర బిల్డింగ్ లపై అలర్ట్ అయ్యింది. ఏప్రిల్ 29న బెంగళూరులో కురిసిన భారీ వర్షాలకు ఓ ప్రహరీ గోడ కూలి ఏడుగురు ప్రా ణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. గతంలో హైదరాబాద్‌లో కూడా ఇలాంటి

మిగతా 2లో

## హర్మూజ్‌లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది

- లిఖిత పూర్వక ప్రకటన విడుదల చేసిన ఇరాన్ సుప్రీం లీడర్
- దిగ్బంధం కొనసాగుతున్నా, ఇరాన్ క్షిపణి సామర్థ్యాలను పరిరక్షించుకుంటోందని వెల్లడి
- పర్షియన్ గల్ఫ్‌లో అమెరికన్ల ఏకైక స్థానం జలాల అడుగున అని చురక

మిగతా 2లో



పెన్ పవర్ డెస్క్:అమెరికా అవమానకర వైఫల్యంతో హర్మూజ్ జలసంధిలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైందని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ అన్నారు. అమెరికా, ఇజ్రాయెల్‌తో ఇరాన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి గల్ఫ్, హర్మూజ్ జలసంధి విషయంలో కొత్త అధ్యాయం రూపుదిద్దుకుంటోందని అన్నారు. ఈ మేరకు ఆయన లిఖిత పూర్వక ప్రకటన విడుదల చేశారు. హర్మూజ్ జలసంధిలో అమెరికా దిగ్బంధనం కొనసాగుతున్నప్పటికీ,




## డబ్బుతో కొనేశారు...

### ఎగ్జిట్ పోల్స్ పై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు

- ఎగ్జిట్ పోల్స్ అన్నీ బూటకం అంటూ మమతా ఫైర్
- మీడియాకు బీజేపీ డబ్బులిచ్చి తప్పుడు ఎగ్జిట్ పోల్స్ విడుదల చేయించిందని ఆరోపణ
- స్టాక్ మార్కెట్ పతనాన్ని, కార్యకర్తల స్థైర్యాన్ని దెబ్బతీయడానికే ఈ కుట్ర అని ఆగ్రహం
- ఈవీఎంలు ఉన్న స్ట్రాంగ్ రూమ్‌లను కాపాడాలని కార్యకర్తలకు పిలుపు
- తాను కూడా వ్యక్తిగతంగా వీధుల్లోకి వచ్చి కాపలా కాస్తానన్న దీదీ

మిగతా 2లో

## మా వాటా వెంటనే విడుదల చేయండి..

### తెలంగాణకు ఏపీ తెలుగు అకాడమీ డిమాండ్

- ఏపీ వాటా నిధులు విడుదల చేయాలని తెలంగాణను డిమాండ్ చేసిన తెలుగు అకాడమీ
- సుప్రీంకోర్టు ఆదేశించినా తెలంగాణ ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని ఆరోపణ
- నిధుల కొరతతో అకాడమీ కార్యకలాపాలకు తీవ్ర ఇబ్బందులున్నాయన్న చైర్మన్ విల్సన్
- ఇంటర్ పుస్తకాల బకాయిలు రూ.50 కోట్లు కూడా రావాల్సి ఉందని వెల్లడి
- అకాడమీ చైర్మన్‌కు కేబినెట్ హోదా ఇవ్వాలని ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి

మిగతా 2లో




## నేడు కృష్ణా జిల్లాలో చంద్రబాబు పర్యటన...

- శుక్రవారం కృష్ణా జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన
- పమిడిముక్కలలో 'పేదల సేవలో' కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం
- మేడే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులతో ప్రత్యేక ముఖాముఖి
- గుడ్లవల్లేరులో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిని ప్రారంభించనున్న చంద్రబాబు
- ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు పింఛన్లు అందించి వారితో ముచ్చటించనున్న ముఖ్యమంత్రి

మిగతా 2లో




## ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ...

### ఆమోదం పొందిన 41 అంశాలు ఇవే!




- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ముగిసిన ఏపీ క్యాబినెట్ సమావేశం
- వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 41 కీలక అంశాలకు మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్
- అమరావతి నిర్మాణ పనులు, కరకట్టకు నిధులు, పోలవరం నిర్వాసితులకు లబ్ధి
- 23 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతులు
- పలు సంస్థలకు భూ కేటాయింపులు, కొత్త ప్రాజెక్టులకు పరిపాలన ఆమోదం

మిగతా 2లో



# 'బిజినెస్ రిఫార్మర్' అవార్డు ఘనత మీదే..

## ప్రభుత్వ యంత్రాంగానికి చంద్రబాబు ఆత్మీయ విందు

- చంద్రబాబుకు ఇటీవల జాతీయస్థాయిలో బిజినెస్ రిఫార్మర్ అవార్డు నే
- మంత్రులు, అధికారులకు సీఎం ఆత్మీయ విందు
- మీరే అసలైన విజేతలు అంటూ ప్రభుత్వ యంత్రాంగానికి ప్రశంసలు
- జిల్లా, మండల స్థాయి ఉద్యోగులను కూడా ప్రత్యేకంగా ఆహ్వానించిన సీఎం
- సంస్కరణలు చంద్రబాబు డీఎన్ఏలోనే ఉన్నాయన్న మంత్రి పయ్యావుల
- భవిష్యత్ లక్ష్యాలు, వ్యూహాలపై ఉన్నతాధికారులతో సీఎం కీలక సమావేశం

పెన్ పవర్ డెస్క్:తనకు జాతీయ స్థాయిలో 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025' పురస్కారం లభించిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ యంత్రాంగానికి ఆత్మీయ విందు ఇచ్చారు. 'డిన్నర్ విత్ ది రియల్ విన్నర్స్' పేరుతో అమరావతిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, వివిధ శాఖల కార్యదర్శులు, హెచ్‌వోడీలు పాల్గొన్నారు. ఈ అవార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన మంత్రులు, అధికారులు, ఉద్యోగులే అసలైన విజేతలని సీఎం ఈ సందర్భంగా అభివర్ణించారు.

ఈ కార్యక్రమానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సమన్వయకర్తగా వ్యవహరించారు. సమావేశ ప్రాంగణానికి సీఎం చంద్రబాబు చేరుకోగానే మంత్రులు, అధికారులు చప్పట్లతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ విందుకు మంత్రులు, ఉన్నతాధికారులతో పాటు, క్షేత్రస్థాయిలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లా, మండల స్థాయి ఉద్యోగులను కూడా ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఆహ్వానించడం విశేషం. ఈ పురస్కారం రావడానికి 'టీమ్ ఏపీ' సమష్టి కృషే కారణమని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం అంకితభావంతో పనిచేయడం వల్లే ఈ గుర్తింపు సాధ్యమైందని, ఈ విజయాన్ని అందరితో కలిసి పంచుకోవడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశానని తెలిపారు.

ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, సంస్కరణలు అనేవి ముఖ్యమంత్రి చంద్రబాబు డీఎన్ఏలోనే ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్, ఓపెన్ స్కై పాలసీ, టెలికాం, ఐటీ, డ్రిప్ ఇరిగేషన్, పీపీపీ వంటి ఎన్నో రంగాల్లో ఆయన ముందుచూపుతో సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తుచేశారు. రాష్ట్ర విభజన అనంతరం, గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఎదుర్కొన్న సవాళ్లను కూడా ఆయన ప్రస్తావించారు. విందు కార్యక్రమానికి ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో రానున్న రోజుల్లో ప్రభుత్వం చేపట్టాల్సిన కార్యక్రమాలు, నిర్దేశించుకోవాల్సిన లక్ష్యాలు, అనుసరించాల్సిన వ్యూహాలు, విధానాలపై విస్తృతంగా చర్చించారు. పరిపాలనలో మరింత వేగం పెంచి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించినట్టు సమాచారం.

గూడూరులో 45.8 డిగ్రీల

## ఉష్ణోగ్రత..

## ఈ సీజన్ లో ఇదే రికార్డ్!



- నెల్లూరు జిల్లా గూడూరులో రికార్డు స్థాయిలో 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత
- రాష్ట్రవ్యాప్తంగా 216 మండలాల్లో 41 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- రానున్న రెండు రోజులు తీవ్ర వడగాల్పులు, అకాల వర్షాల హెచ్చరిక
- పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం
- ప్రజలు, రైతులు జాగ్రత్తగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచన

మిగతా 2లో

## 'టెన్త్'లో ఫలించిన లోకేష్ వ్యూహం..

### 100 రోజుల ప్లాన్ తో మెరుగైన ఫలితాలు

- ఏపీలో టెన్త్ ఫలితాలు విడుదల
- విద్యాశాఖ అమలు చేసిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక
- సమష్టి కృషితోనే మెరుగైన ఫలితాలు సాధించామన్న మంత్రి లోకేష్
- గతేడాది 81.1% ఉత్తీర్ణత నమోదు కాగా, ఈసారి 85.25 శాతానికి చేరిక
- ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఉత్తీర్ణత 72.8% నుంచి 78.39 శాతానికి మెరుగుదల
- ఫలితాల్లో బాలుర కంటే బాలికలు 5.22 శాతం అధిక ఉత్తీర్ణత



పెన్ పవర్ డెస్క్:పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించడం అనేది ఐకమత్యంగా, అంకితభావంతో సాధించిన సమష్టి విజయమని రాష్ట్ర విద్యాశాఖ

మిగతా 2లో

## నేపాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం...

# 17 మంది మృతి

- జల్‌జలాలో జరిగే వైశాఖ పౌర్ణమి వేడుకలకు వెళ్తుండగా ప్రమాదం
- అదుపుతప్పి 700 మీటర్ల లోయలో పడిన ప్రైవేటు జీపు
- వర్షం కారణంగా బురద ఏర్పడి వాహనం జారిపడిందన్న పోలీసులు

పెన్ పవర్ డెస్క్:నేపాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోల్పా జిల్లాలోని పర్వత ప్రాంతంలో ఒక జీపు అదుపుతప్పి 700 మీటర్ల లోయలో పడిపోయింది. ఈ ఘటనలో అందులో ప్రయాణిస్తున్న

మిగతా 2లో



## ఏపీ, తెలంగాణకు మూడు రోజుల పాటు వర్ష సూచన

- ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం
- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ
- ఉరుములు మెరుపులతో కూడిన వానలు పడతాయని హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:భానుడి భగభగలతో అల్లాడిపోతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ చల్లటి కబురు అందించింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో రాబోయే మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ

మిగతా 2లో






## వైసీపీకి రానున్న రోజులన్నీ మంచివేనా.. సంకేతాలు అవేగా?

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని తక్కువగా అంచనా వేయడానికి వీలు లేదు. ఇప్పటికీ వైసీపీకి నలభై శాతం ఓటు బ్యాంకు ఉంది. జగన్ పాలనకు, ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మధ్య ప్రజలు బేరీజు వేసుకోవడం ప్రారంభించారు. జగన్ అప్పులు చేసినప్పటికీ నాడు జనానికి డబ్బులు పంచారని, నేడు కూటమి ప్రభుత్వం అప్పులు చేసినా జనాలకు మాత్రం చేరడం లేదన్న వాదన బలంగా ఉంది. వైసీపీ బలం నేటికీ చెక్కు చెదరలేదు. రానున్న కాలంలో ఇంకా పెరగడమే తప్పించి తగ్గేది ఉండదన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. కూటమి పార్టీలు కలసి ఉన్నప్పటికీ జగన్ కు మరోసారి పట్టం కడితే తమకు ఆర్థిక సమస్యలు తీరతాయన్న భావనలో అనేక వర్గాలున్నాయి.

**రైతుల్లోనూ సానుకూలత...**

కూటమి ప్రభుత్వం మంచి జరిగితే అది తమ క్రెడిట్ గానూ, చెడు జరిగితే నాటి వైసీపీ ప్రభుత్వం వల్లనేనని చెబుతుండటం కూడా ప్రజలకు పాలన ఎవరి సమయంలో ఎలా ఉందన్నది సులువుగానే అర్థమవుతుంది. ప్రధానంగా రైతులు కూటమి ప్రభుత్వంలో ఇబ్బందులు పడుతున్నారు. తుపానులు వచ్చిన సమయంలోనూ పరిహారం అందడం లేదు. పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదు. ఇవన్నీ రైతులు లెక్క వేసుకుని మరీ అన్నదాతలు మరొకసారి జగన్ కు జై కొట్టినా ఆశ్చర్యంలేదన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. జగన్ ప్రభుత్వ హయాంలో రెండేళ్లు కరోనా తో తీవ్ర ఇబ్బందులు పడినప్పటికీ తమకు ఆర్థిక సమస్యలు రాలేదన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు.

**తాజాగా పెట్రోలు, డీజిల్ సమస్య...**

ఇక తాజాగా పెట్రోలు, డీజిల్ సమస్య కూడా కూటమి ప్రభుత్వానికి మైనస్ గా మారగా, వైసీపీకి ప్లస్ అయిందంటున్నారు. రైతులు, ఆటో డ్రైవర్లు, మధ్యతరగతి ప్రజలు కూటమి ప్రభుత్వ పాలన తీరును ప్రశ్నిస్తున్నారు. కేవలం అమరావతిలో నిర్మాణ సంస్థలకు డీజిల్ సరఫరా చేయడం కోసం కోట్ల లీటర్ల డీజిల్ ను తరలించి సామాన్యులకు అన్యాయం చేశారన్న అభిప్రాయం జగన్ కు అనుకూలంగా మారనుంది. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు కూడా తాము జగన్ కు ఈసారి ఓటేస్తామని బహిరంగంగానే చెబుతుండటం విశేషం. అయితే ఎన్నికలకు ఇంకా సమయం ఉండటంతో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయన్నది ఇప్పుడే చెప్పలేం. కానీ ప్రస్తుతం అయితే మాత్రం క్షేత్రస్థాయిలో వైసీపీకి అనుకూలంగానే ఉన్నాయి.

## ‘టెన్త్’లో ఫలించిన లోకేష్ వ్యూహం..

### 100 రోజుల ప్లాన్ తో మెరుగైన ఫలితాలు

- మొదటి పేజి తరువాయి

మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇంకా సాధించాల్సింది చాలా ఉందని, అయితే అమలు చేసిన ప్రణాళికలు విజయవంతం కావడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు, విద్యార్థుల్లో నైతిక విలువలు, సమగ్ర వికాసం కోసం మరింత కృషి చేయనున్నట్లు తెలిపారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి సమాజ సహకారం ఎంతో అవసరమని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టెన్త్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు. ఫెయిలైన వారు ఆత్మన్యూనతకు గురికావొద్దని, పట్టుదలతో ప్రయత్నిస్తే విజయం సాధించవచ్చని భరోసా ఇచ్చారు.

**100–రోజుల కార్యాచరణ ప్రణాళిక**

“పూను స్పర్థలు విద్యలందే–వైరములు వాణిజ్యమందే” అనే గురజాడ మాటలను స్ఫూర్తిగా తీసుకుని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ‘ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్’ మిషన్ ప్రారంభమైంది. ఇందులో భాగంగా రూపొందించిన ‘100–రోజుల కార్యాచరణ ప్రణాళిక’ సత్ఫలితాలనిచ్చింది. 2025 డిసెంబర్ 6 నుంచి 2026 మార్చి 15 వరకు పకడ్బందీగా అమలు చేసిన ఈ ప్రణాళికలో, విద్యార్థులపై ఒత్తిడి లేకుండా 46 స్లిప్ టెస్టులు నిర్వహించారు. ఈ మార్కులను ‘లీప్’ మొబైల్ యాప్‌లో నమోదు చేసి, ప్రతిరోజూ 6 డ్యాష్‌బోర్డ్‌ల ద్వారా విశ్లేషించారు.

**షైనింగ్ స్టార్స్ .. రైజింగ్ స్టార్స్**

స్లిప్ టెస్టులలో విద్యార్థుల ప్రతిభ ఆధారంగా వారిని ‘షైనింగ్ స్టార్స్’, ‘రైజింగ్ స్టార్స్’గా గుర్తించారు. వారి వారి సామర్థ్యాలకు అనుగుణంగా ప్రత్యేక బోధన అందించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

**సాధనే విజయం**

“సాధనమున పనులు సమకూరు ధరలోన” అన్న వేమన వాక్కును నిజం చేస్తూ, విద్యార్థులతో క్రమం తప్పకుండా సాధన చేయించడం వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఇందుకోసం విద్యాశాఖ ప్రత్యేకంగా మోడల్ పేపర్లు, క్వశ్చన్ బ్యాంకులను ఉచితంగా అందించింది. ముఖ్యంగా, నాన్–లాంగ్వేజ్ సబ్జెక్టుల కోసం ద్విభాషా (బై–లింగ్యువల్) పద్ధతిలో, ఒకవైపు తెలుగు మరోవైపు ఇంగ్లీషులో ప్రశ్నపత్రాలు రూపొందించి ఇవ్వడం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడింది.

**ఏ ఒక్క అవకాశం జారకుండా**

డ్యాష్‌బోర్డ్ విశ్లేషణ ద్వారా విద్యార్థుల బలాబలాలను ముందుగానే అంచనా వేశారు. దీనికి అనుగుణంగా ప్రతి పాఠశాలకు 15 కార్యాచరణ ప్రణాళిక పుస్తకాలను పంపిణీ చేశారు. స్లిప్ టెస్టులలో వెనుకబడిన విద్యార్థుల కోసం 30 రోజుల రెసిడెన్షియల్ ప్రోగ్రామ్‌ను ప్రత్యేకంగా నిర్వహించి, వారిపై దృష్టి సారించారు. పరీక్షల ఒత్తిడిని తగ్గించేందుకు ప్రీ–ఫైనల్, గ్రాండ్ టెస్టులు నిర్వహించారు.

**అమలు చేసిన పథకాలు ఇవీ**

ఈ కార్యాచరణ ప్రణాళికతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా విద్యార్థులకు అండగా నిలిచాయి. రుచికరమైన మధ్యాహ్న భోజనం, ‘సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర’ పేరుతో యూనిఫాం, బ్యాగు, షూ, పుస్తకాలు వంటివి ఉచితంగా అందించారు. ‘తల్లికి వందనం’ పథకం ద్వారా తల్లులకు ఆర్థిక ప్రోత్సాహం కల్పించారు. ఈ సమన్వయ కృషి ఉత్తమ ఫలితాలకు బాటలు వేసింది.

**కృషికి తగ్గ ఫలితాలు**

మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణ, అధికార యంత్రాంగం కృషి ఫలితంగా, మార్చి 2026 పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది. గతేడాది 81.1%గా ఉన్న ఉత్తీర్ణత, ఈ ఏడాది 85.25 శాతానికి చేరింది. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో ఉత్తీర్ణత 72.8% నుంచి 78.39 శాతానికి పెరగడం విశేషం.

**భళా బాలిక**

ఈ ఏడాది ఫలితాల్లో బాలుర కంటే బాలికలు పైచేయి సాధించారు. బాలుర ఉత్తీర్ణత 82.68% కాగా, బాలికలు 87.90% ఉత్తీర్ణతతో సత్తా చాటారు. బాలుర కంటే 5.22% అధిక ఉత్తీర్ణత సాధించి ‘భళా’ అనిపించుకున్నారు.

**ప్రైవేటు కంటే ప్రభుత్వ పాఠశాలలే మిన్న**

రాష్ట్రవ్యాప్తంగా సున్నా శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలు 16 ఉండగా, వాటిలో 11 ప్రైవేట్ పాఠశాలలు కావడం గమనార్హం. ప్రభుత్వ యాజమాన్య పరిధిలోని పాఠశాలలు కేవలం 5 మాత్రమే ఈ జాబితాలో ఉన్నాయి. ఇది ప్రభుత్వ విద్య నాణ్యతకు నిదర్శనంగా నిలుస్తోందని విద్యా వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## నేపాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం... 17 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

వారిలో పదిహేడు మంది మృతి చెందారు. స్థానికులు జల్‌జలాలో జరిగే వైశాఖ పౌర్ణమి వేడుకలకు వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

వర్షం కారణంగా బురద ఏర్పడి వాహనం జారిపడిందని పోలీసులు తెలిపారు. ప్రతికూల వాతావరణంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అన్నారు. ఘటన సమయంలో వాహనంలో ఎంతమంది ఉన్నారనే విషయం తెలియాల్సి ఉంది.

## ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ... ఆమోదం పొందిన 41 అంశాలు ఇవే!

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు శాఖలకు సంబంధించి మొత్తం 41 కీలక అంశాలపై ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంది. హోంశాఖ, న్యాయ, పంచాయతీరాజ్, పరిశ్రమలు, పురపాలక, జలవనరులు, రెవెన్యూ వంటి అనేక శాఖలకు సంబంధించిన ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. సమావేశం అనంతరం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాకు వివరాలు వెల్లడించారు.

**క్యాబినెట్ తీసుకున్న 41 కీలక నిర్ణయాలు ఇవే...**

1. 23 ఏళ్లుగా పదోన్నతులు లేకుండా కానిస్టేబుళ్లుగా పనిచేస్తున్న 385 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పిస్తూ వారి పోస్టులను అప్‌గ్రేడ్ చేయడానికి ఆమోదం.
2. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని న్యాయ విభాగాల్లో 5 చీఫ్ కోర్ట్ మేనేజర్, 15 సీనియర్ కోర్ట్ మేనేజర్ పోస్టులతో సహా మొత్తం 21 కొత్త పోస్టుల సృష్టికి ఆమోదం.
3. న్యూఢిల్లీలోని ఏపీ భవన్‌లో అడ్వకేట్ ఆన్ రికార్డ్ కార్యాలయం కోసం ఒక ఆఫీస్ మేనేజర్ పోస్టును కొత్తగా ఏర్పాటు చేయడానికి నిర్ణయం.
4. ఉపయోగంలో లేని 20 పోస్టులను రద్దు చేసి, పరిశోధన సంస్థల్లో అవసరమైన చోట 20 కొత్త పోస్టులను సృష్టించడానికి ఆమోదం.
5. రామాయపట్నం గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణంలో భాగంగా డ్రెడ్జింగ్, పర్యావరణ నిబంధనల మేరకు అదనపు పనుల కోసం రూ.354.23 కోట్లకు పరిపాలన అనుమతి. ఇది మొత్తం ప్రాజెక్టు వ్యయంలోనే సర్దుబాటు అవుతుంది.
6. మార్క్‌ఫెడ్ రూ.1800 కోట్ల వర్కింగ్ క్యాపిటల్ లోన్ తీసుకునేందుకు ప్రభుత్వ గ్యారెంటీకి క్యాబినెట్ ఆమోదం.
7. ఢిల్లీలోని 11.53 ఎకరాల స్థలంలో ఆంధ్రప్రదేశ్ సంస్కృతిని ప్రతిబింబించేలా రూ.124.5 కోట్లతో కొత్త ఏపీ భవన్ నిర్మాణానికి ఆమోదం. నిర్మాణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్‌బీసీసీకి అప్పగింత.
8. రాష్ట్రంలోని వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టులకు 2 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీల నుంచి మినహాయింపు. దీనివల్ల రూ.25 కోట్ల విలువైన ప్రాజెక్టులకు లబ్ధి.
9. పురపాలక సంఘాల్లోని షాపింగ్ కాంప్లెక్స్‌ల లీజుకు సంబంధించి ఏకరీతి విధానం. ప్రతి ఏటా 7% అద్దె పెంచేలా నిబంధన.
10. కమర్షియల్ కాంప్లెక్స్‌లలో గ్రౌండ్ ఫ్లోర్‌తో పోలిస్తే ఫస్ట్ ఫ్లోర్‌పై 20 శాతం, సెకండ్ ఫ్లోర్‌పై 30 శాతం తక్కువ అద్దె ఉండేలా నూతన విధానం.
11. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో ఆస్తిపన్నుకు సంబంధించి ఏకరీతి ఆటో మ్యూటేషన్ ఛార్జీల విధానానికి ఆమోదం.
12. కృష్ణా నది కుడిగట్టు (కరకట్ట) పటిష్టత, విస్తరణ పనులకు రూ.443 కోట్లతో సవరించిన అంచనాలకు ఆమోదం. గతంలో కాంక్రీట్ వాల్ కోసం వేసిన రూ.1304 కోట్ల అంచనాను రద్దు చేశారు.
13. అమరావతిలో సెక్రటేరియట్, హెచ్‌ఓడీ, జీఏడీ టవర్ల నిర్మాణంలో గ్లాస్ క్లాడింగ్, క్రౌన్, ఇతర పనుల కోసం రూ.2540 కోట్లకు పరిపాలన ఆమోదం.
14. అమరావతిలో 43 అంతస్తులతో రెండు క్వాంటం టవర్ల (ట్విన్ టవర్స్) షెల్ అండ్ కోర్ నిర్మాణానికి రూ.1208 కోట్లకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్.
15. అసెంబ్లీ భవనం సెంట్రల్ స్పైర్, పార్కింగ్, అప్రోచ్ బ్రిడ్జిల నిర్మాణానికి రూ.798 కోట్లకు పరిపాలన అనుమతి.
16. ఉండవల్లి (జోన్–2) లేఅవుట్లలో రోడ్లు, డ్రైన్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు రూ.580 కోట్లకు ఆమోదం.
17. సీఆర్‌డీఏ పరిధిలో ఎన్10–ఎన్13 జంక్షన్ల వద్ద అండర్‌గ్రౌండ్ కేబుల్ రీ–రూటింగ్ కోసం సవరించిన అంచనా రూ.1180.54 కోట్లకు ఆమోదం.
18. గతంలో రెవెన్యూ శాఖకు బదలాయించిన సీఆర్‌డీఏ భూములను (ఆర్–5 జోన్‌తో సహా) తిరిగి సీఆర్‌డీఏకు అప్పగించడానికి క్యాబినెట్ నిర్ణయం.
19. ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కింద రైతుల కౌలు పెంపు, కటాఫ్ తేదీ పొడిగింపు వంటి అభ్యర్థనలకు ఆమోదం.
20. సీఆర్‌డీఏ భూ కేటాయింపులు: సెబీకి 1.5 ఎకరాలు.
21. స్వామినారాయణ గురుకులానికి పాఠశాల కోసం భూమి.
22. ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు భూమి.
23. డీఏవీ పబ్లిక్ స్కూల్‌కు భూమి కేటాయింపులకు క్యాబినెట్ ఆమోదం.
24. పోలవరం నిర్వాసితులకు అదనపు ప్యాకేజీ కింద సొంతంగా ఇల్లు కట్టుకునే వారికి యూనిట్ ధర రూ.3.57 లక్షలకు పెంపు.
25. ఆర్‌అండ్‌ఆర్ కాలనీ బయట ఇల్లు కట్టుకునే వారికి హౌస్ సైట్ కోసం ఇచ్చే మొత్తాన్ని రూ.లక్ష నుంచి రూ.2 లక్షలకు పెంపు.
26. పుష్కర ఎత్తిపోతల పథకంలో ఎస్కేప్ ఛానల్ నిర్మాణం కోసం రూ.4.71 కోట్లను నామినేషన్ పద్ధతిపై కేటాయించేందుకు ఆమోదం.
27. హంద్రీనీవా సుజల స్రవంతి పుంగనూరు బ్రాంచ్ కెనాల్ ఆధునికీకరణ పనులకు సవరించిన అంచనా రూ.309 కోట్లకు ఆమోదం.
28. తిరుపతి జిల్లా రేణిగుంటలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు కోసం సన్‌రైజ్ ఎడ్యుకేషనల్ ఇనిషియేటివ్స్‌కు మార్కెట్ ధరకు 10 ఎకరాల భూమి కేటాయింపు.
29. కడప నగరంలో ఆధునిక డంపింగ్ యార్డ్ కోసం మున్సిపల్ కార్పొరేషన్‌కు 92 ఎకరాల భూమి బదలాయింపు.
30. ప్రకాశం జిల్లాలో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ హబ్ కోసం మార్కెట్ విలువకు 22 ఎకరాల భూమి.
31. చిత్తూరు జిల్లా యాదమరి మండలంలో ఫ్రూట్ ప్యాకింగ్ యూనిట్ కోసం ఏపీ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్‌కు 13 ఎకరాల కేటాయింపు.
32. అనంతపురం–హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అహుడా)కి ఎంఐజీ లేఅవుట్ కోసం 11 ఎకరాల భూమికి ఆమోదం.
33. కాకినాడ జిల్లా ఏలేశ్వరం రిజర్వాయర్‌లో కేజ్ కల్చర్ కోసం ‘ఫిష్ ఇన్ ఇండియా’ సంస్థకు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని లీజుకు ఇవ్వడానికి నిర్ణయం.
34. కాకినాడ అర్బన్‌లో కోర్టు కాంప్లెక్స్, నివాస భవనాల కోసం ప్రభుత్వ భూమి కేటాయింపు.
35. విజయనగరం, ఒంగోలు, కర్నూలు, తూర్పుగోదావరి, ఏలూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో టీడీపీ కార్యాలయాల నిర్మాణానికి 33 ఏళ్ల లీజు ప్రాతిపదికన భూమి కేటాయింపు.
36. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ ట్రస్ట్ కోసం 1.5 ఎకరాల ప్రభుత్వ భూమిని లీజుకు ఇవ్వడానికి ఆమోదం.
37. కొప్పర్తి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో నీటి సరఫరా పనుల కోసం ఏపీఐఐసీ తీసుకున్న రూ.75 కోట్ల రుణ ప్రతిపాదనకు రాటిఫికేషన్.
38. సత్యసాయి జిల్లాలో డిఫెన్స్ పరిశ్రమ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థ డీఆర్డీవోకు దాదాపు 600 ఎకరాల భూమి కేటాయింపునకు సూత్రప్రాయ అంగీకారం.
39. బుడగట్లపాలెం, పూడిమడక, కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి సవరించిన అంచనా రూ.1586 కోట్లకు ఆమోదం.
40. కిసాన్ డ్రోన్ల వినియోగం కోసం మిగిలిన కేంద్ర నిధులను (దిరూ.14 కోట్లు) వాడుకునేందుకు పాత సంస్థకే కాంట్రాక్టు పొడిగింపు.
41. డిస్కంలు ఆర్ఈసీ నుంచి తీసుకునే రూ.7000 కోట్ల రుణానికి ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీని పొడిగించడానికి క్యాబినెట్ ఆమోదం.

## నేడు కృష్ణా జిల్లాలో చంద్రబాబు పర్యటన...

ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు (మే 1) శుక్రవారం కృష్ణా జిల్లాలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఒకే రోజు పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీబిజీగా గడపనున్నారు. ‘పేదల సేవలో’ కార్యక్రమం, మేడే వేడుకలతో పాటు ఆసుపత్రి ప్రారంభోత్సవం వంటి కీలక కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటనలో భాగంగా పామర్రు నియోజకవర్గంలోని పమిడిముక్కలలో జరిగే ‘పేదల సేవలో’ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులతో ఆయన ప్రత్యేకంగా ముచ్చటిస్తారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.63,158 కోట్లను ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల రూపంలో అందించింది. ఒక్క కృష్ణా జిల్లాలోనే ప్రతినెలా 2.34 లక్షల మందికి రూ.102 కోట్ల పింఛన్లను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. పమిడిముక్కలలోని ఎన్టీఆర్ కాలనీలో లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారికి పింఛను అందించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటారు.

అనంతరం మేడేను పురస్కరించుకుని భవన నిర్మాణ కార్మికులతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహిస్తారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని భరోసా ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమం తర్వాత పామర్రు నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు**

శుక్రవారం ఉదయం 10:15 గంటలకు తన నివాసం నుంచి బయలుదేరి పమిడిముక్కల మండలం వీరంకిలాకు గ్రామానికి చేరుకుంటారు. అక్కడి నుంచి 10:25 గంటలకు పమిడిముక్కల ప్రజావేదిక సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12:45 గంటలకు భవన నిర్మాణ కార్మికులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 1:55 గంటలకు పార్టీ నేతలతో సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 3:40 గంటలకు గుడ్లవల్లేరు చేరుకుని, 3:50 గంటలకు అక్కడ నూతనంగా నిర్మించిన ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిని లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాలన్నీ ముగించుకుని సాయంత్రం 4:45 గంటలకు తిరిగి సీఎం క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు.

## గూడూరులో 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత.. ఈ సీజన్ లో ఇదే రికార్డ్!

ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు మండిపోతున్నాయి. నెల్లూరు జిల్లా గూడూరులో రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రత నమోదైంది. గురువారం అక్కడ ఏకంగా 45.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ సీజన్‌లో రాష్ట్రంలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత కావడం గమనార్హం.రాష్ట్రవ్యాప్తంగా 216 మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. రానున్న రెండు రోజుల పాటు రాష్ట్రంలో భానుడి భగభగలు కొనసాగుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ హెచ్చరించారు. రేపు పార్వతీపురం మన్యం, పోలవరం జిల్లాల్లోని 9 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఆయన తెలిపారు.మరోవైపు, ద్రోణి ప్రభావంతో కొన్ని జిల్లాల్లో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వివరించారు. రేపు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడొచ్చని తెలిపారు.

ఈ నేపథ్యంలో రైతులు, వ్యవసాయ కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ముఖ్యంగా వర్షం పడే సమయంలో చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని ఆయన స్పష్టం చేశారు. ఒకవైపు తీవ్రమైన ఎండలు, మరోవైపు పిడుగులతో కూడిన వర్షాల హెచ్చరికలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.

## మా వాటా వెంటనే విడుదల చేయండి.. తెలంగాణకు ఏపీ తెలుగు అకాడమీ డిమాండ్

రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం దాటినా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య ఆస్తుల పంపకాల వివాదాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా తెలుగు అకాడమీకి సంబంధించిన నిధుల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. రాష్ట్ర విభజన ఒప్పందం ప్రకారం ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీకి రావాల్సిన వాటా నిధులను తెలంగాణ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏపీ తెలుగు, సంస్కృత అకాడమీ ఛైర్మన్ ఆర్‌డీ విల్సన్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం వాటిని బేఖాతరు చేస్తోందని ఆయన ఆరోపించారు.

నిధుల కొరత కారణంగా ఏపీ తెలుగు, సంస్కృత అకాడమీ కార్యకలాపాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని విల్సన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు, సమగ్ర శిక్షా అధికారులకు లేఖలు రాసినట్లు గుర్తుచేశారు. మరోవైపు ఏపీ ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాల ముద్రణకు సంబంధించి రావాల్సిన రూ.50 కోట్ల బకాయిలను కూడా ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు.రాష్ట్ర విభజన తర్వాత తెలుగు అకాడమీ ఆస్తులు, డిపాజిట్లను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య 58:42 నిష్పత్తిలో పంపిణీ చేయాలని గతంలోనే ఒప్పందం కుదిరింది. దీనిపై సుప్రీంకోర్టు సైతం జోక్యం చేసుకుని, ఏపీ వాటాను 6 శాతం వడ్డీతో సహా చెల్లించాలని 2021 హైకోర్టు తీర్పును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ తెలంగాణ నుంచి స్పందన లేదని ఏపీ అకాడమీ వర్గాలు చెబుతున్నాయి.

ఈ సందర్భంగా విల్సన్ ఏపీ ప్రభుత్వానికి పలు విజ్ఞప్తులు చేశారు. తమిళనాడు తరహాలో ఏపీలో వర్చువల్ అకాడమీ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, అకాడమీ భవనం కోసం ప్రభుత్వం భూమి కేటాయిస్తే రూ.15 కోట్లతో నిర్మిస్తామని తెలిపారు. తెలుగు, సంస్కృత అకాడమీ ఛైర్మన్‌కు కేబినెట్ హోదా కల్పించాలని కోరారు. ప్రైవేట్ విద్యా సంస్థలు కూడా అకాడమీ పుస్తకాలను కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఆదేశాలివ్వాలని, అకాడమీలో ఖాళీగా ఉన్న 13 పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పాత బిల్డింగ్ లు కనిపిస్తే.. ఈ నంబర్ కు ఫోటోలు, లొకేషన్ షేర్ చెయ్యండి

- మొదటి పేజి తరువాయి

విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇలాంటి ప్రాణ నష్టాన్ని నివారించేందుకు, కూలే స్థితిలో ఉన్న పాత నిర్మాణాలను గుర్తించి వాటిని సురక్షితంగా కూల్చివేసేందుకు హైడ్రా సిద్ధమైంది.మీ పరిసరాల్లో ఎక్కడైనా ప్రమాదకరంగా ఉన్న పాత భవనాలు, గోడలు ఉంటే వెంటనే హైడ్రా హెల్ప్‌లైన్ నంబర్ 9000113667 కు సమాచారం అందించాలని హైడ్రా సూచించింది. మీరు ఫిర్యాదు చేసే సమయంలో ఆ బిల్డింగ్ ఫోటోతో పాటు కరెంట్ లొకేషన్ షేర్ చేస్తే అధికారులు తక్షణమే స్పందిస్తారని తెలిపింది. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపింది. అకాల వర్షాల నేపథ్యంలో ప్రమాదం ఏ క్షణమైనా సంభవించవచ్చు. కేవలం వర్షాకాలమే కాదు.. ఏ సమయంలోనైనా అప్రమత్తంగా ఉండాలని హైడ్రా సూచించింది.

## ఏపీ, తెలంగాణకు మూడు రోజుల పాటు వర్ష సూచన

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రస్తుతం దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మున్నార్ గల్ఫ్ వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఈ ద్రోణి విస్తరించి ఉన్నట్టు వెల్లడించింది.ఈ వాతావరణ మార్పుల వల్ల గురువారం నుంచి శనివారం వరకు రెండు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. ముఖ్యంగా గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన వానలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఏపీలోని దక్షిణ కోస్తా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన పరిస్థితులు ఉండబోతున్నాయని వెల్లడించింది. వర్షాలు పడే అవకాశం ఉన్నప్పటికీ, కొన్ని చోట్ల వేడి, తేమతో కూడిన అసౌకర్య వాతావరణం కూడా కొనసాగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.తెలంగాణ విషయానికి వస్తే... హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా ప్రకారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రాబోయే మూడు రోజులు అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. అయితే, గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో మాత్రం పెద్దగా మార్పు ఉండకపోవచ్చని, ఎండ తీవ్రత కొనసాగుతూనే మధ్యమధ్యలో వానలు పడతాయని అధికారులు తెలిపారు.

## హార్ముజ్‌లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది

- మొదటి పేజి తరువాయి

ఇరాన్ తన అణు, క్షిపణి సామర్థ్యాలను పరిరక్షించుకుంటుందని సుప్రీం లీడర్ తెలిపారు. పర్షియన్ గల్ఫ్‌లో అమెరికన్ల ఏకైక స్థానం, ఆ సముద్ర జలాల అడుగున మాత్రమే ఉంటుందని ఎద్దేవా చేశారు. కాగా, ఈ జలసంధి వద్ద కొత్త నియమ నిబంధనలను అమలుచేస్తారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మొజ్తబా వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.అంతకుముందు, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కూడా అమెరికాకు కౌంటర్ ఇచ్చారు. ఇరాన్ ఓడ రేవులపై అమెరికా దిగ్బంధనం గల్ఫ్‌లో చమురు అంతరాయాలను మరింత తీవ్రతరం చేస్తుందని అన్నారు. తద్వారా అమెరికా తన లక్ష్యాలను సాధించడంలో విఫలం కావడం తథ్యమని పేర్కొన్నారు. సముద్ర దిగ్బంధం లేదా ఆంక్షల విధింపు అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు.

# జి.మాడుగులలో పదో తరగతిలో 35 శాతం ఉత్తీర్ణత.

**జి.మాడుగుల. పెన్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా (30)**మండలంలో పదో తరగతి పరీక్షల ఫలితాలు వెల్లడయ్యాయి. మొత్తం 12 పాఠశాలల్లో 562 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 197 మంది ఉత్తీర్ణత సాధించి 35 శాతం ఫలితాలు నమోదయ్యాయి. ఈ ఫలితాల్లో గురుకుల పాఠశాలకు చెందిన సాగేని నాని 512 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. జి.మాడుగుల ఆశ్రమ పాఠశాల--1కు చెందిన వంతల సుబ్బారావు 483 మార్కులతో రెండో స్థానంలో నిలవగా, ఆశ్రమ బాలుర పాఠశాల--2కు చెందిన గొల్లూరి రాజు 459 మార్కులు సాధించి మూడో స్థానం పొందాడు.

విజేత విద్యార్థులను ఎటిడబ్ల్యువో నాగ శిరీష, ఎంఈవో బాబురావు, ఉపాధ్యాయులు అభినందించారు.




పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## విశాఖలో సంచలనం..

# ప్రభుత్వ భూమికి నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు!





10000 రూ. Rs.10000
INDIA NON JUDICIAL

Date : 12-01-2001 Serial No : 136 Denomination : 10,000 02AA 783880
Purchased By : For Whom :
K. JAYAPRASAD CHOWDARY **SELF**
S/O LATE VEERRAJU VSP
Ex.Officio S.R.O.
12.1.2001

GIFT SETTLEMENT DEED

M.V. Rs. 4,00,000/-

This deed of Gift Settlement is made on this 12th day of January 2001 by Sri. KORIPALLI JAYAPRASAD CHOWDARY, Age : 43 Years, Son of Late VEERRAJU, residing at MIG-344, VUDA Colony, Madhavadhara, Visakhapatnam-18, hereinafter called the "DONOR" of one part ;

IN FAVOUR OF

Sri. KORIPALLI MADHUSUDHANA RAO, Age : 58 Years, Secretary of BAPTIST EDUCATIONAL SERVICE, Son of Late VEERRAJU, residing at HIG-91, VUDA Colony, Madhavadhara, Visakhapatnam-18, hereinafter called the "DONEE" of the other Part ;

Whereas the Donor is the Brother of the Donee, who is much Love and affection to the Donee. Donee depended on me.

Whereas the Donor out of his natural love and free of consideration and affection for his Brother i.e., the Donee, is desirous for provide immovable property described in the schedule hereunto annexed which is his self acquired property one got through a registered sale deed bearing document No.14471/1983, Dated : 16-12-1983 of Book-I, Volume 1368, 69 to 70 at Jt.S.R.O.Visakhapatnam from YERRABOLU SAROJINIDEVI and since then the Donor is in actual possession and enjoyment thereof.

K.J. Chowdary Contd...2

**యుఎల్సి ల్యాండ్ కాదు.. పక్కా ప్రభుత్వ భూమేనని ఆరోపణలు!**

**1983 లింక్ డాక్యుమెంట్ -- 2001 రిజిస్ట్రేషన్లు ప్రధాన అనుమానం!**

**పక్కా ప్రణాళికతో వేరే ఆస్తి పత్రాలతో ఫోర్జరీ?**

**స్కెచ్ లేకుండా రిజిస్ట్రేషన్లు -- హద్దులు దాచే ప్రయత్నమా?**

**తప్పుడు సర్వే నివేదికలతో నిర్మాణ అనుమతులు!**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 30 :** విశాఖ నగర పరిధిలో ప్రభుత్వ భూమిని, ప్రైవేట్ ఆస్తిగా చూపిస్తూ పద్ధతి ప్రకారం నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్లు జరిపినట్టుగా తీవ్రమైన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యవహారం భూ పరిపాలన వ్యవస్థపై గంభీర సందేహాలు రేకెత్తిస్తోంది. 2001లో అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద కొనుగోలు చేసిన భూమికి 1983 సంవత్సరానికి చెందిన లింక్ డాక్యుమెంట్ నెంబర్ 14471/1983ను అనుసంధానం చేయడం ఈ కేసులో కీలక అంశంగా మారింది. అధికారిక రికార్డుల ప్రకారం సర్వే నెం.33/4బి2 యుఎల్సి భూమి కొనుగోలు 5 జనవరి 2001గా నమోదై ఉండగా, అదే భూమికి కేవలం 10 రోజుల వ్యవధిలో 15 జనవరి 2001న పాత లింక్ డాక్యుమెంట్ ఆధారంగా రిజిస్ట్రేషన్ జరగడం అనుమానాలకు దారి తీస్తోంది.

వేరే ఆస్తికి చెందిన డాక్యుమెంట్‌ను ఉపయోగించి రిజిస్ట్రేషన్ చేయడం వెనుక పక్కా ప్రణాళిక ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గోపాలపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఈసీ వివరాలు సేకరించి, వాటి ఆధారంగా నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసినట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి.

స్టాంప్ పేపర్ కొనుగోళ్లలో కూడా అసంగతతలు బయటపడుతున్నాయి. కొన్ని స్టాంప్ పేపర్లు ఒక చోట, మరికొన్ని పెందుర్తి కార్యాలయంలో కొనుగోలు చేయడం ద్వారా డాక్యుమెంట్లను కలగలిపినట్లు అనుమానం వ్యక్తమవుతోంది.

25 సంవత్సరాల తర్వాత వరుస రిజిస్ట్రేషన్లు

ఈ భూమిపై గతంలో కుటుంబ సభ్యుల మధ్య రిజిస్ట్రేషన్లు జరిగినప్పటికీ, దాదాపు 25 సంవత్సరాల తరువాత 2025--2026 మధ్య 11 సార్లు కొత్త వ్యక్తి రాపేటి రామ శివ సంతోష్ కుమార్ పేరుతో రిజిస్ట్రేషన్లు జరగడం మరింత అనుమానాస్పదంగా మారింది. భూమి యాజమాన్యాన్ని చట్టబద్ధంగా చూపించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

యూఎల్‌సీ అధికారుల వద్ద భూమి స్కెచ్ ఉన్నప్పటికీ, 2021 తర్వాత జరిగిన రిజిస్ట్రేషన్లలో భూమి స్కెచ్ ఇవ్వకుండా కేవలం సర్వే నెంబర్ 33/4బి2 ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరిపినట్టు పత్రాలు సూచిస్తున్నాయి. ఇది భూమి అసలు హద్దులను దాచిపెట్టే ప్రయత్నమా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంకా తీవ్రంగా కలవరపెట్టే అంశం ఏమిటంటే ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉన్న స్థలానికి తప్పుడు సర్వే నివేదికలు సృష్టించి, బహుళ అంతస్తుల నిర్మాణాలకు అనుమతులు పొందినట్టు సమాచారం. సర్వే నెంబర్లలో మార్పులు చేసి, నకిలీ పత్రాలతో అధికారులను తప్పుదారి పట్టించిన అవకాశాన్ని అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది. డాక్యుమెంట్లో లేవనెత్తుతున్న కీలక ప్రశ్నలు..2001లో కొనుగోలు చేసిన భూమికి 1983 లింక్ డాక్యుమెంట్ ఎలా అనుసంధానం అయింది?, వేరే ఆస్తి పత్రంతో రిజిస్ట్రేషన్ ఎలా సాధ్యమైంది?, భూమి స్కెచ్, సరిహద్దులు లేకుండా రిజిస్ట్రేషన్లు ఎందుకు అంగీకరించబడ్డాయి?, ప్రభుత్వ భూమిపై నిర్మాణ అనుమతులు ఎవరి నిర్లక్ష్యంతో ఇచ్చారు? ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, అర్బన్ ల్యాండ్ సీలింగ్ శాఖల పాత్రపై లోతైన పరిశీలన జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వ భూమిని ప్రైవేట్ ఆస్తిగా చూపిస్తూ, నకిలీ లింక్ డాక్యుమెంట్లు, తప్పుడు సర్వే వివరాలు, అనుమానాస్పద రిజిస్ట్రేషన్లతో పెద్ద ఎత్తున భూ కబ్జా జరిగినట్టు ఆరోపణలు ఉన్నాయి. పారదర్శక విచారణ జరిగితే మరిన్ని సంచలన విషయాలు బయటపడే అవకాశముంది. ప్రజలు కోరుతున్నారు.

## నాల్గవ సారి ర్యాంక్ డబుల్ హ్యాట్రిక్ కు నాంది




- **జిల్లా పుట్టినప్పటి నుండి స్టేట్ ఫస్ట్ మనదే**
- **ఎప్పుడు స్టేట్ ఫస్ట్ మన జిల్లాయే కావాలి**
- **గతంలో కన్నా ఉత్తీర్ణత శాతం పెరిగింది**
- **2026-27 నాటికి శత శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి**
- **నాల్గవ సారి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ రావడంపై కలెక్టర్ ఆనందం**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. ఏప్రిల్ 30:** గురువారం ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం రావడంపై జిల్లా కలెక్టర్ డా:ఎన్. ప్రభాకర రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. గురువారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈరోజు సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో మన్యం జిల్లాను విద్యారంగంలో మొదటి స్థానంలో నిలబెట్టడం పట్ల విద్యాశాఖాధికారులను కలెక్టర్ అభినందించారు. సమష్టి కృషి వల్లే ఇది సాధ్యమయ్యిందన్నారు. రాష్ట్ర ఎవరేజ్ తో పోల్చినా, గత ఏడాది మనం సాధించిన రిజల్ట్ తో పోల్చినా పార్వతీపురం మన్యం జిల్లా చరిత్ర తిరగ రాసిందని అన్నారు ఈ సందర్భంగా ఇంతటి ఘన విజయానికి కారణమైన తల్లిదండ్రులు, మండల విద్యాశాఖధికారులు, స్పెషల్ ఆఫీసర్స్, అసోసియేషన్లు, ముఖ్యం 100 డేస్ ప్లాన్ అందించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, ప్రిన్సిపల్ సెక్రటరీ, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కు కలెక్టర్ ధన్యవాదములు తెలియజేశారు. జిల్లాలో బీసీ, ఎస్సి, ఎస్టి విద్యార్థుల సంఖ్య ఎక్కువని , వారంతా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నారని కలెక్టర్ అన్నారు. వీరిలో కూడా ఒకరికి మించి ఒకరు పోటీపడి చదివి ఉత్తీర్ణత సాధించారని అభినందించారు. అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం,రెండో సంవత్సరం కూడా రాష్ట్ర స్థాయిలో ప్రథమ శ్రేణి రావడం సంతోషంగా ఉందన్నారు. గిరిజన సంక్షేమ విభాగంలో కూడా స్టేట్ ఫస్ట్ మన్యం జిల్లాయేనని, ఐటిడిఏ ల్లో చూసినా మన జిల్లాయే ఫస్ట్ వచ్చిందని అధికారులను కలెక్టర్ అభినందించారు. అన్ని విభాగాలు సమర్థవంతంగా పని చేయడం వల్లే ఇది సాధ్యపడిందని కలెక్టర్ అన్నారు. ఈ సంవత్సరం విద్యాశాఖలో అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందని, అందులో ముఖ్యంగా ముస్తాబు కార్యక్రమం మన జిల్లా నుండే మొదలుపెట్టమని, ఇప్పుడు అది రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు అవుతోందని ఆనందం వ్యక్తం చేశారు. దీనికి సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. సిక్ వల్ల విద్యార్థులెవరు పాఠశాలకు అప్సెట్ అవకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లల్ని అదే పనిగా పాఠశాలలో కూర్చోపెట్టి పాఠాలు చెప్పడం వల్ల వారికి ఇబ్బంది కలుగుతుందని, అప్పుడప్పుడు వారికి ఆటపాటలతో శరీరక శ్రమ ఉంటే ఇంకా బాగా చదువుతారని అన్నారు.

అందరం కలిసి వచ్చే సంవత్సరం శత శాతం వచ్చేలా కృషి చేయాలని కలెక్టర్ అన్నారు.


ఈ సందర్భంగా స్వీయ జన గణనలో 15శాతం పూర్తి చేసి రాష్ట్ర స్థాయిలో మన్యం జిల్లా మొదటి స్థానంలో ఉందని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు.

అనంతరం విద్యాశాఖాధికారులు జిల్లా కలెక్టర్ ను దుస్సాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖధికారి పి. బ్రహ్మాజీరావు, గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయశాంతి, జిల్లాలోని ఉద్యోగ సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఎన్‌సీసీ ట్రెక్కింగ్ క్యాంప్ నిర్వహణపై శాఖలతో సమన్వయ సమావేశం

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి



**పాడేరు, పెన్ పవర్,ఏప్రిల్30:**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో మే 24 నుంచి 31 వరకు అరకు బాలికల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరగనున్న రాష్ట్రస్థాయి ఏపీ ఎన్‌సీసీ ట్రెక్కింగ్ క్యాంప్‌ను ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ నిషాంతి టి సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ నీరజ్ కుమార్, లెఫ్టినెంట్ కాళ్లనల్ ఆంధ్రప్రదేశ్ 13వ బెటాలియన్ విశాఖపట్నం, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ సంయుక్తంగా వివిధ లైన్ డిపార్ట్‌మెంట్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వందలాది మంది ఎన్‌సీసీ క్యాడెట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.శాఖల వారీగా ఆదేశాలు:లి

పోలీస్ శాఖలి: ట్రెక్కింగ్ మార్గాల్లో, క్యాంప్ వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలి. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి.

రెవెన్యూ శాఖలి: క్యాంప్ నిర్వహణకు అవసరమైన స్థల పరిశీలన, అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలి.

వైద్య ఆరోగ్య శాఖలి: క్యాడెట్ల కోసం 24/7 అందుబాటులో ఉండేలా మెడికల్ క్యాంప్, అంబులెన్స్ సర్వీస్‌తో పాటు అత్యవసర మందులు, ఓఆర్ఎస్ పాకెట్స్ సిద్ధం చేయాలి.అటవీ శాఖలి: ట్రెక్కింగ్ జరిగే అటవీ ప్రాంతాల్లో క్యాడెట్ల రక్షణ కోసం ప్రత్యేక గైడ్లను ఏర్పాటు చేయాలి. వన్యప్రాణుల నుంచి ముప్పు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పాడేరు డీఎఫ్ఓకు సూచించారు.పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్‌లి: క్యాంప్ ఏరియాలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మొబైల్ టాయిలెట్లను ముందుగానే పరిశీలించి ఏర్పాట్లు చేయాలి.

విద్యుత్ శాఖలి: క్యాంప్ ప్రాంతంలో అంతరాయం లేని విద్యుత్ సరఫరాను నిరంతరం ఉండేలా చూసుకోవాలి.

ట్రెక్కింగ్ కార్యక్రమం జరిగే అన్ని రోజులు పత్రికా ప్రకటనలు జారీ చేయాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సర్వ శిక్షా అభియాన్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్, అరకు బాలికల ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్‌లు ఎన్‌సీసీ అధికారులు, సిబ్బంది, క్యాడెట్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి నీరజ్ కుమార్, పీఏసీసీ స్వామి నాయుడు, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ పీబీకే పరిమిళ, అరకు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు, విద్యుత్ శాఖ అధికారి జీఎన్ ప్రసాద్, జిల్లా గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారి చంద్ర కిరణ్, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ డి ప్రతాప్, పాడేరు ఎస్పై దీనబంధు, సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో టాపర్ గా నిలిచిన మౌనిక

* టెక్కలి మండల స్థాయిలో మౌనిక ప్రతిభ



**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 30 :** గురువారం విడుదలైన పరీక్షా ఫలితాలలో టెక్కలి మండలం లింగాలవలస జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని బగాది మౌనిక 591/600 మార్కులు సాధించి టెక్కలి మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందింది. బమ్మిడి ఝాన్సీ శ్రీ 590/600 సారవకోట మండలం కూర్మనాథ పురానికి చెందిన మౌనిక తల్లిదండ్రులు వృత్తిరీత్యా కూలి పనులు చేస్తూ మౌనికను సమీపంలోని లింగాలవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివించారు. తండ్రి మోహన్ రావు పెట్రోల్ బంకులో పంపు బాయ్ గా పని చేస్తున్నారు, తల్లి ఆదిలక్ష్మి గృహిణి. మౌనిక మండల స్థాయిలో అత్యధిక మార్పులు సాధించడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. వైకుంఠరావు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కే రామకృష్ణ, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేకంగా ఆమె ఇంటికి వెళ్లి మిఠాయి తినిపించి అభినందించారు. పదవ పరీక్ష ఫలితాల్లో మౌనిక మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# పదో తరగతి లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందన సభ



**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 30 :** సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో గురువారం 10వ తరగతి 2025-26 పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల అభినందన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పిట్ట గంగన్న, ఉపాధ్యాయులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందించి మిఠాయిలు తినిపించారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ ఈ సంవత్సరం 77మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 71 మంది 92% శాతము ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మద్దెల రమ్య 581/600 మార్కులు సాధించి మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారన్నారు.

దాసరి లహరి 579, చక్క శరణ్య 577 సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

550 మార్కులుకి పైగా 10మంది విద్యార్థులు, 500 మార్కులుకి పైగా 26మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే విద్యా సంవత్సరములో కృషిచేసి మరింత మెరుగైన ఫలితాలు సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, జె.శ్రీనివాసరావు, సూర్యప్రకాష్, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, అన్నాజీ, శారదాంబ, లక్ష్మీనారాయణ, మురళీధర రాజు, రాము, శ్రీధర్, విజయలక్ష్మి, లక్ష్మన్నాయుడు, కొర్లాపు.శ్రీనివాసరావు, లక్ష్మణమూర్తి,నారాయణరావు డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు సిఆర్పి గిరి పాల్గొన్నారు.

## సంతబొమ్మాళి మండల టాపర్ గా నిలిచిన శివ్ హరీష్ అంజంగి



**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 30 :** గురువారం విడుదలైన పదో తరగతి పరీక్షల్లో సంతబొమ్మాళి మండల కేంద్రం లోని కస్తూర్బా విద్యాలయంకి చెందిన శివ్ హరీష్ అంజంగి 591/600 మార్కులతో మండల టాపర్ గా నిలిచారని ఎంఈఓ చిన్నవాడు తెలిపారు.

అలాగే సంతబొమ్మాళి కస్తూరిభావిద్యాలయం కి చెందిన తమ్మినేని సాయికుమార్ 588/600 ద్వితీయ స్థానంలో, దండు గోపాలపురం జడ్పీ హైస్కూల్ కి చెందిన మద్దిల రమ్య 581/600 మూడో స్థానంలో, సంతబొమ్మాళి కస్తూరిబా కి చెందిన పందిరి చిరంజీవి 580 మార్కులతో నాలుగో స్థానంలో నిలిచారన్నారు.

సంతబొమ్మాళి మండలానికి సంబంధించి 13 హై స్కూల్స్ నుండి 643 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. ఇందులో 568 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా 75 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. 88.34% ఉత్తీర్ణత సాధించారు .వడ్డివాడ జడ్పీ హైస్కూల్ మాత్రమే చేత శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందించారు.

# ఆయుర్వేద వైద్య శిబిరంలో 73 మందికి వైద్య పరీక్షలు

**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 30 :** సంతబొమ్మాళి మండలం సెలగపేట గ్రామం లో నౌపడ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో గురువారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జర్జాన ప్రవీణ్ కుమార్ 73 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు .ఇందులో భాగంగా వెన్ను మోకాళ్ల నొప్పులు, డయాబెటిస్, శ్వాస సమస్యలు,చర్మ రోగాలు ఇతర దీర్ఘకాలిక సమస్యలకు ఉచితంగా పందులు అందజేశారు. ఎండా కాలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రతలు వివరించారు. ఆయుర్వేదం పై ఉన్న అపోహలు వదిలి ప్రజలకు ప్రాచీన వైద్యాన్ని మరింత చేరువ చేసే ఉద్దేశం తో ఆయుర్వేద వైద్య శిబిరాలు గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. కావున ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. నిత్యం వైద్యశాలలో ఉచిత యోగ శిక్షణ వంటి సేవలు ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమం లో వైద్యుల తో పాటు యోగ గురువులు చంద్ర శేఖర్ , ఉషా రాణి, ఆసుపత్రి సిబ్బంది పద్మావతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు




## 66 వార్డ్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు




**గాజువాక :పెన్ పవర్ ,ఏప్రిల్ 30** జీవీఎంసీ 66 వార్డులో సుమారు పది లక్షల రూపాయలతో గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ ఆదేశాలతో అజిమాబాద్ ఫరీద్ స్ట్రీట్ నందు జీవీఎంసీ నిధులతో సిసి రోడ్డు, సీసీ డ్రైనేజీలు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన సంగతి విధితమే . సిసి రోడ్లు, సిసి డ్రైనేజీ పరిశీలించడానికి 66వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు . ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఆన్సర్ వల్లి మోతి స్థానిక నాయకులు సాలేహీన్ షకీల్ ఇమ్రాన్ షరీఫ్ గౌస్ అన్వర్ మున్వర్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## 75 వార్డ్ లో పల్లా చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**గాజువాక :పెన్ పవర్ ,ఏప్రిల్ 30** మహా విశాఖ నగర పాలక సంస్థ 75 వ వార్డు నీలాపు వీధి రామచంద్ర నగర్ వద్ద ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు , జనసేన ఇన్చార్జి డిసిసిబి చైర్మన్ కోన తాతారావు , బిజెపి ఇన్చార్జి కర్ణం రెడ్డి నర్సింగరావు పాల్గొం టున్నారని కూటమిపార్టీ ల నాయకులు ,పార్టీ అభిమానులు ,కార్యకర్తలు కుటుంబ సభ్యులు తప్పక హాజరు కావాలని పార్టీ శ్రేణులు ప్రకటనలో కోరారు .



## భూగర్జ జలాల పెంపుదలే ప్రధాన లక్ష్యం.. ఎంపీడీవో ఐ సురేష్..



**చీపురుపల్లిపెన్ పవర్ ఏప్రిల్ 30 :** భూగర్భ జలాల పెంపుదలే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరం పనిచేయాలని చీపురుపల్లి ఎం పీడీవో ఐ సురేష్ పిలుపునిచ్చారు. గురువారం నాడు చీపురుపల్లి ఎంపీడీవో కార్యాలయంలో జల హారతి కార్యక్రమంలో భాగంగా సంబంధిత అధికారులతో ఆయన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రత్యేకించి చెరువులు, కాలువల పూడికలు తీసి నీటి నిల్వలు పెంపుదలకు కృషి జరపాలని సూచించారు. ప్రతి నీటి బొట్టు భూమిలో ఇంకే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం వంద రోజుల నీటి సంరక్షణ పనులు నిర్వహించాలనీ భూగర్భ జలాలు పెంచాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఎఫ్ ఏ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏపీఓ, డిప్యూటీ ఎంపీడీవో అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దీప్తి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాలు టౌన్ ప్రథమ ద్వితీయ స్థానాలు గా నిలిచారు



**సాలూరు, పెన్ పవర్, ఏప్రిల్ 30:** పదవ తరగతి ఫలితాల్లో దీప్తి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు టౌన్ అన్ని పాఠశాల కంటే ప్రథమ ద్వితీయ స్థానాలు సంపాదించారని స్కూల్ కరస్పాండెంట్ సిహెచ్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. చుక్కల హిందూ వర్షిని 5 94 మార్కులతో ప్రథమ స్థానం సాయి కౌశిక్ నాయుడు 592 ద్వితీయ స్థానం. సాధించారని అన్నారు విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు అభినందించి మిఠాయిలు పంపిణీ చేశారు. సాలూరు పట్టణంలో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రథమ ద్వితీయ స్థానం సంపాదించడం ఉపాధ్యాయులు అంతమంది కృషి ఫలితముగా విజయం సాధించారు అని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## విలేకరులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

### సాలూరు ప్రెస్ క్లబ్ సభ్యులు తాసిల్దార్ కు వినతి పత్రం

**సాలూరు, పెన్ పవర్,ఏప్రిల్ 30:** సాలూరు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరి నల్లి శ్రీనివాసరావు సాక్షి, సివిఆర్ ఛానల్ విలేకరి చింతాడ సుబ్రహ్మణ్యం విలేకరులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని గురువారం ఉదయం సాలూరు పత్రిక విలేకరుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బాలి విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో సాలూరు తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ ఛానల్ విలేకరులు తమ విధులు నిర్వహించుకుని బాగువలస నుండి తిరిగి ప్రయాణంలో సాలూరు వస్తుండగా సాలూరు పట్టణ పరిధిలో రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా కొంతమంది యువకులు తమ బైకులు ఢీకొని సాక్షి విలేఖరి నల్లి శ్రీనివాసరావుకు దారుణముగా గాయపరిచి రక్తం వచ్చే విధముగా కొట్టి పారిపోయారు క్షతగాత్రులను స్థానికులు సహకారముతో తోటి విలేకరు సుబ్రహ్మణ్యం సాలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసి అనంతరము మెరుగైన వైద్యం కోసం నల్లి



శ్రీనివాసరావుని విజయనగరం జిల్లా ఆస్పత్రికి తరలించారు. అని తెలిపారు దాడికి పాల్పడిన వారిని కఠినముగా శిక్షించాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలి విశ్వేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఎస్ సూర్యనారాయణ. చింతాడ సుబ్రహ్మణ్యం. రాపాకు కూర్మారావు. అనపర్తి రాము. బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నడిపల్లి ప్రథమం.. కర్లాం ద్వితీయం.. మెట్టపల్లికి మూడవ స్థానం.. పది ఫలితాల్లో మెరిసిన ప్రభుత్వ విద్యార్థులు..



**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 30 :**ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో గురువారం నాడు చీపురుపల్లి మండలంలో చెందిన ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన పలు విద్యార్థులు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచి వారి సత్తాను చాటుకున్నారు. చీపురుపల్లి మండలం పెదనాడేపల్లి పాఠశాలకు చెందిన ఇప్పిలి శేఖర్ 583 మార్కులతో ప్రథమ స్థానంలోనూ, కర్లాం పాఠశాలకు చెందిన నిర్ధారణ తేజ అనే విద్యార్థిని 582 మార్కులతో ద్వితీయ స్థానంలోనూ, కర్లాం పాఠశాలకు చెందిన సిహెచ్ మేఘన 577 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభుత్వ పాఠశాల ఘనతను చాటిచెప్పారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలను సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు విద్యాశాఖ అధికారులు స్థానికులు వారికి ప్రశంసలు అందజేశారు. ప్రైవేటు కన్నా ప్రభుత్వ మిన్న అన్న నానుడికి విద్యార్థులు సాధించిన ఫలితాలు ఉదాహరణగా అందిస్తున్నాయంటూ పలువురు ప్రశంసిస్తున్నారు

# డ్వాక్రా సంఘం లకు ఆర్థికం గా చేయూత

**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,ఏప్రిల్ 30** 85వ వార్డు దిబ్బపాలెం గ్రామానికి చెందినటువంటి డ్వాక్రా సంఘం ఎస్ హెచ్ జి సభ్యురాలైనటువంటి ఈగల లక్ష్మి కి ఎగ్ మార్ట్ బండిని ,అందుకు సంబంధించిన సామాన్లను మెప్మా ద్వారా ఆర్థికంగా వ్యాపారం చేసుకొని అభివృద్ధి చెందటానికి ఉచితంగా అందించారు . ఎగ్ మార్టును రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ప్రారంభించారు . ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి డ్వాక్రా సంఘాల ద్వారా వ్యాపారాలను అభివృద్ధి చెందడానికి ఎన్నో రకాలుగా కృషి చేస్తుందని, దీనిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని సమర్థవంతంగా ముందుకు నడవాలని ఇంకా ఎటువంటి ఆర్థిక సాయం కావాలన్నా బ్యాంకు రుణాల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ ,85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర , జనసేన అధ్యక్షుడు గవర సోమశేఖర్, నాయకులు ఇల్లపు ప్రసాదు, హాస్పటల్ డైరెక్టర్ డొక్కా రమేష్, విందుల రాజు, బలిరెడ్డి సత్యనారాయణ, మాడిశ వెంకట్రావు, ఈగల పోలినాయుడు, గొల్లవిల్లి నూకరాజు, పొన్నగంటి వెంకటరమణ, ఉరికూటి రాజు,చందు రమేష్, కొర్రాయి జగదీష్, పాముల వసంత్, శీరంశెట్టి జగదీష్ ,పలక అచ్యుత్, ఈగల కన్నారావు, పచారి రాము, మహిళా అధ్యక్షురాలు గీతా అన్నపూర్ణ, గాజువాక మహిళా ఉపాధ్యక్షురాలు గంతకోరు సత్యవతి, మహిళా జనరల్ సెక్రెటరీ శిరీష, సోషల్ మీడియా అధ్యక్షురాలు గోపిశెట్టి పద్మ , జీవీఎంసీ ఏ పీ డి దుర్గాప్రసాద్, మెప్మా సభ్యులు, డ్వాక్రా సీవో మేడిచెట్టి కొండమ్మ, డ్వాక్రా ఆర్పీలు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# “పరిశీలనలు మాత్రమే... నిర్మాణం ఎక్కడ?”



**“బ్రిడ్జి లేక ఇబ్బందులు... అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు”**

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 30:**మండలంలోని దారకొండ పంచాయతీ చిన్న గంగవరం వద్ద కొట్టుకుపోయిన బ్రిడ్జి నిర్మాణంపై ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆ ప్రాంతాన్ని పరిశీలించిన పార్టీ నాయకులు ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.గత సంవత్సరం సెప్టెంబర్ 8, 2024న వచ్చిన ప్రకృతి విపత్తు కారణంగా ఈ బ్రిడ్జి పూర్తిగా దెబ్బతిన్నది. అప్పటి నుంచి పంచాయతీ ప్రజలు, ప్రజాప్రతినిధులు పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా, ప్రతి సారి అధికారులు వచ్చి పరిశీలించి వెళ్లడం తప్ప నిర్మాణంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పంచాయతీ విభాగ కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్,వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి కుందేరి రామకృష్ణ తెలిపారు.ఈ బ్రిడ్జిని పునర్నిర్మించకపోవడం వల్ల చుట్టుపక్క గ్రామాల ప్రజలు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. అలాగే ఒడిశా రాష్ట్రానికి వెళ్లే ముఖ్య మార్గం కూడా ఇదే కావడంతో ప్రజలకు మరింత ఇబ్బంది కలుగుతోందని పేర్కొన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ సమస్యపై దృష్టి సారించి బ్రిడ్జి నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి పేరుతో పల్లెబాట కార్యక్రమంలో రోడ్ల నిర్మాణంపై ప్రకటనలు చేస్తున్నా, మారుమూల గ్రామాలకు సరైన రహదారి సదుపాయాలు కల్పించడంలో విఫలమవుతున్నారని విమర్శించారు.ఇలాంటి సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
‘పోస్టుకార్డు సైజు ’
‘పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ’
‘మరిన్ని వివరాలకు సంప్రదించండి ’
93948 55244
షరతులు వర్తిస్తాయి


## పట్టాసి విజయ రత్నం కుపి హెచ్ డి ప్రధానం


**✷ విద్యార్థులలో ఒత్తిడిని జయించే మార్గాలపై పరిశోధన: అభినందించిన ఏయూ వి సి జిపి రాజశేఖర్**




**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఏప్రిల్ 30:** విశాఖపట్నం జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో కౌమార విద్యార్థులలో ఒత్తిడిని జయించే మార్గాలపై పరిశోధన చేసిన డాక్టర్ పి విజయరత్నం.ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య జిపి రాజశేఖర్, చేతుల మీదుగా పి హెచ్ డీ ప్రధానం చేశారు.డాక్టర్ విజయ రత్నం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో దూరవిద్య విభాగం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమెను విద్యా విభాగ సిబ్బంది,మరియు ఎ యూ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు ఆమెను అభినందించారు.

## విద్యార్థుల ప్రతిభకు లభించిన గౌరవం

**శాలువతో సత్కరించిన మాజీ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్**



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 30 :** జీవీఎంసీ 89వ వార్డు పరిధిలోని విద్యార్థుల ప్రతిభకు గౌరవం లభించిన ఒక సంతోషకరమైన సందర్భం ఈరోజు చోటుచేసుకుంది. ఎల్లపువాని పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతున్న జి. కార్తికేయ 10వ తరగతి పరీక్షల్లో 600లో 565 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా వార్డు మాజీ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ అతనిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. విద్యార్థి సాధించిన విజయాన్ని కొనియాడుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అదేవిధంగా, కొత్తపాలెం జడ్పీహెచ్ స్కూల్‌కు చెందిన బేరా నిత్యశ్రీ 600లో 585 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్‌గా నిలిచి ప్రతిభ చాటుకుంది. ఆమెను కూడా దాడి వెంకట రమేష్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం గర్వకారణమని, ఇతర విద్యార్థులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. వార్డు పరిధిలో విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రతిభను ప్రోత్సహించడం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## పట్టా ఫౌండేషన్ త్యాగ - శ్యామ దీక్షితార్ ఆరాధన




**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఏప్రిల్ 30.** పట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ సాగర తీరం అన్నమయ్య విగ్రహం వద్ద ఎన్.సి.ఆర్ సంగీత పరిషత్ వారిచే నిర్వహించిన త్యాగ శ్యామ దీక్షితార్ ఆరాధన మహోత్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రా విశ్వవిద్యాలయ విశ్రాంత తెలుగు ఆచార్యులు కళాపూర్ణ కోలవెన్ను మలయవాసిని హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డా.ఎన్.సి రంగాచార్యులు కర్ణాటక ప్రసిద్ధ సంగీత త్రిమూర్తులు త్యాగ – శ్యామ – దీక్షితార్రాల పై ఉన్న భక్తితో తెలుగు రెండు రాష్టాలలో తెలంగాణ నుండి శ్రీకాకుళం, విశాఖపట్నం వరకు సంగీత ఆరాధన మహోత్సవాలు నిర్వహించుకుంటూ రావడం ఆనంద దాయక మన్నారు. సంగీతమే జీవితంగా సాధన చేస్తూ నేటికి 80సంవత్సరాలు నిండిన సంగీత సాధనతో మారుమూల గ్రామాలకు కూడా తన సొంత ఖర్చులతో వెళ్లి ఎంతో మందికి సంగీతం నేర్పించి సంగీత కళాకారులగా తీర్చిదిద్దుతున్న డా.ఎన్.సి రంగాచార్యులను అభినందించా లన్నారు. ఆస్థాన విధూషి అవార్డు గ్రహీత, కేంద్ర నాటక సంగీత అకాడమీ ఎం.సుధారాణి గాత్రంతో సంగీత ప్రియులు, శ్రోతలు మంత్రముగ్ధ లయ్యారు. ఎన్.సి.రంగా చార్యులు త్యాగరాజ వారి కృతులు పాడుతు, సంగీత విద్యార్థులకు కర్ణాటక సంగీతంలో మెలుకువలను వివరించారు.

విద్వాన్ టి.కె.వి.రామానుజా చార్యులు టాప్ గ్రేడ్ వయొలనిస్ట్, లయ ప్రవీణ విద్వాన్ జి.వెంకట రావు మృదంగం, విద్వాన్ హెచ్. రాంచరణ్ వయొలనిస్ట్ వాయిద్య సహకార మందించారు. త్రివేణి నృత్యకళ వారిచే చిన్నారుల నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఎంతోగానో అలరించాయి. డా.విశ్వనాధ వెంకట గిరి వ్యాఖ్యాతగా సంస్కృతి సాంప్రదాయంగా తనదైన శైలిలో అతిథిలను ఆహ్వానించారు. సంగీత కళలు పట్ల అభిరుచి కలిగి, కళాకారుకు ప్రోత్సాహంగా నిలిచి, సంగీత కార్యక్రమాలను నిర్వహిస్తున్నటు వంటి పట్టా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పట్టా రమేష్ బాబును ఎన్.సి.ఆర్ సంగీత పరిషత్ డా.ఎన్.సి. రంగాచార్యులు అభినందించి జ్ఞాపికను అందజేశారు. పట్టా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పట్టా రమేష్ బాబు మాట్లాడుతు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో పట్టా ఫౌండేషన్ ఆధ్యాత్మిక, సామాజిక, తెలుగు సంస్కృతి కళలను నిర్వహించటంలో ఎప్పుడూ ముందుంటుందని తెలియజేస్తూ, డా.ఎన్.సి.రంగాచార్యులకు , కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు, సంగీత కళాకారులకు, సంగీత ప్రియులకు, అన్నమయ్య ట్రస్ట్ రామకృష్ణ రాజు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమ కో–ఆర్డినేటర్స్ గా కుముదిని మండల్ మరియు ఫౌండేషన్ ట్రస్టీ బొడ్డేడ వెంకటలక్ష్మి బాధ్యతలు నిర్వహించారు. ఫౌండేషన్ ట్రస్టీలు దొడ్డి రమేష్, ఆర్. భాస్కర్ భారతి, ఫౌండేషన్ సభ్యులు పెంటకోట శ్రీదేవి శ్రీలక్ష్మి , నూకరాజు, భీశెట్టి అఖిల, అలీ, రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల సాకారం..



**✷ పద్మనాభనగర్ టిడ్కోలో గృహప్రవేశాల సందడి**
**✷ అత్యాధునిక నిర్మాణం -- దీర్ఘకాల నాణ్యత**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 30 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పద్మనాభనగర్ టిడ్కో గృహ సముదాయంలో నేడు పండుగ వాతావరణం నెలకొంది. ఎన్నో ఏళ్లుగా తమ సొంతింటి కోసం ఎదురుచూస్తున్న వందలాది లబ్ధిదారులు చివరకు గృహప్రవేశం చేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గణబాబు పాల్గొని లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిపోయిన పనులను వేగవంతంగా పూర్తి చేశామని తెలిపారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వంటి అన్ని మౌలిక సదుపాయాలు పూర్తయ్యాకే లబ్ధిదారులను ఇళ్లలోకి అనుమతించామని స్పష్టం చేశారు. ఈ లేఅవుట్ పరిసరాల్లో హైస్కూల్, అంగన్‌వాడీ కేంద్రం, రేషన్ డిపో, ఆరోగ్య కేంద్రం వంటి అవసరమైన సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. త్వరలో కమ్యూనిటీ హాల్, పార్క్, ఆటస్థలం, బస్ స్టాప్ వంటి మరిన్ని సదుపాయాలను అభివృద్ధి చేయనున్నట్లు హామీ ఇచ్చారు.

టాటా సంస్థ భాగస్వామ్యంతో ‘షీర్ వాల్’ సాంకేతికతను ఉపయోగించి ఈ గృహాలను నిర్మించామని, ఇవి వందేళ్లపాటు నిలకడగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రకృతి విపత్తులను సైతం తట్టుకునేలా నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. వృద్ధులకు కూడా లోన్ సౌకర్యం కల్పించేందుకు నిబంధనల్లో సడలింపులు తీసుకువచ్చామని తెలిపారు. అదేవిధంగా, యువతకు ఉపాధి అవకాశాల కోసం సమీపంలో ఎంఎస్‌ఎంఈ పార్క్ నిర్మాణం జరుగుతోందని, ఇది త్వరలో పూర్తవుతుందని వెల్లడించారు. ఇళ్ల కోసం ఎదురుచూస్తూ గత ఐదేళ్లలో 111 మంది లబ్ధిదారులు మరణించడం బాధాకరమని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబాల కలలను నెరవేర్చడమే తన లక్ష్యమని, నేడు పేదలు తమ సొంత ఇంట్లో అడుగుపెడుతుండటం తనకు అపార సంతోషాన్ని కలిగించిందని భావోద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 12 బ్లాకులకు (బి1, బి2, బి3, బి4, బి7, సి1, సి2, సి3, సి4, సి5, సి8, సి11 చెందిన లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అందజేశారు. ఈ వేడుకలో టిడ్కో అధికారులు, టాటా సంస్థ ప్రతినిధులు, జివిఎంసి అధికారులు, స్థానిక నాయకులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తంగా, పద్మనాభనగర్ టిడ్కోలో జరిగిన ఈ గృహప్రవేశాలు పేదల సొంతింటి కలను నిజం చేసిన చారిత్రక ఘట్టంగా నిలిచాయి.

## SSC ఫలితాల్లో మెరిసిన శ్రీ మోదమాంబ హైస్కూల్ - జిల్లాలోనే శతశాతం ఫలితాలు




**పాడేరు,పెన్ పవర్ ,ఏప్రిల్ 30:**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం లోచాలిపుట్‌లోని “శ్రీ మోదమాంబ హైస్కూల్” విద్యార్థులు ూజ 2025–26 ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. జిల్లాలోనే శతశాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక విద్యాసంస్థగా ఈ పాఠశాల నిలిచింది.

బోయిని గాయత్రి – 587/600 మార్కుల– సేనాపతి సోమేశ్ – 577/600 మార్కులు– ఉబ్బేటి నవ్యశ్రీ – 573/600 మార్కులు

500 నుంచి 572 మార్కుల మధ్య 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, 450 నుంచి 499 మార్కుల మధ్య 13 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల కష్టానికి, ఉపాధ్యాయుల శ్రమకు ఈ ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు.

శ్రీ మోదమాంబ హైస్కూల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తింపు పొందిన ఇంగ్లిష్ మీడియం – స్టేట్ సిలబస్ పాఠశాల. నర్సరీ నుంచి 10వ తరగతి వరకు విద్యాబోధన జరుగుతోంది.

## పదో తరగతిలో అద్భుత ప్రతిభ... కృష్ణాపురం విద్యార్థిని భవిష్య కాత్వి రికార్డు మార్కులు



**చింత పల్లి,పెన్ పవర్,ఏప్రిల్ 30:**అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన గంపల భవిష్య కాత్వి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకుంది. తాజాగా విడుదలైన ఫలితాల్లో ఆమె మొత్తం 571 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానం దక్కించుకుంది.భవిష్య కాత్వి చింతపల్లిలోని సెంటెన్స్ పాఠశాలలో విద్యనభ్యసించి పరీక్షలకు హాజరైంది. అన్ని విషయాల్లోనూ 90కి పైగా మార్కులు సాధించడం విశేషం. ముఖ్యంగా గణితంలో 100 మార్కులు సాధించడం ఆమె ప్రతిభను ప్రతిబింబిస్తోంది.ఆమె తండ్రి గంపల చెల్లారావు కుమార్తె అయిన భవిష్య కాత్వి ఈ విజయంతో గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఆమెను అభినందించి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఆరోగ్యం విషయంలో పాత్రికేయులు వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలి.



**పాడేరు మాజీ శాసన సభ్యురాలు భాగ్యలక్ష్మి నర్సింగ రావు దంపతులు.**

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 30.**నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం గురించి పరితపించే పాత్రికేయులు ఆరోగ్య విషయంలోనూ జాగ్రత్తలు పాటించాలని పాడేరు మాజీ శాసనసభ్యురాలు, వైకాపా గిరిజన విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, నర్సింగ రావు దంపతులు అన్నారు. గురువారం చింతపల్లి వచ్చిన వారు చింతపల్లి జీకే వీధి మండలాల ఎంపీపీలు కోరాబు అనూష దేవి, బోయిన కుమారి, చింతపల్లి తాజా మాజీ సర్పంచ్ దురియా పుష్పలత, మండల కో ఆప్సన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి లతో కలిసి ముందుగా స్థానిక ఈనాడు పాత్రికేయుడు కే కృష్ణ కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరైన భాగ్యలక్ష్మి, నర్సింగరావు దంపతులు అనంతరం స్థానిక ఆంధ్రజ్యోతి పాత్రికేయుడు వీ జే దయానంద్ స్ట్రోక్ కు గురై విశాఖ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చిన విషయాన్ని తెలుసుకొని ఆయన స్వగృహానికి వెళ్లి దయానంద్ ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎక్కువగా విశ్రాంతి తీసుకోవాలని, ఆరోగ్యం విషయంలో వైద్యుల సలహాలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. ప్రజా సమస్యల వెలికితీత, వాటి పరిష్కారానికై అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రభుత్వాల మధ్య వారధిగా ఉన్న పాత్రికేయులు వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని ఆలోచనలు చేయాలని ఈ సందర్భంగా వారు హితవు పలికారు.

# గంగవరంలో 52.8 శాతం ఉత్తీర్ణత





**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 30:**గురువారం విడుదలైన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో గంగవరం మండలం 53 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలకు చెందిన 231 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 122 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. వేములోవ గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్ మంగాదేవి 558 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించగా అదే పాఠశాలకు చెందిన ఎన్ సంధ్య 511 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది అలాగే కొత్త గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు ఉన్నత పాఠశాల విద్యార్థి కే శ్రావణ్ రెడ్డి 509 మార్కుల తో మండలంలో మూడో స్థానంలో నిలిచారు. ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం తగ్గడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ప్రతి ఏడాది జిల్లాలో మంచి స్థానంలో నిలిచే మండలం గత రెండు సంవత్సరాలుగా ఉత్తీర్ణత శాతం తగ్గడం పట్ల పలువురు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.

# జైభీమ్ యూనిటీ ఫౌండేషన్ రాజానగరం ఇంచార్జ్ గా ఖండవల్లి లక్ష్మి



**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రిల్ 30:** హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మహిళా చైర్పర్సన్ ఖండవల్లి లక్ష్మీని జై భీమ్ యూనిటీ ఫౌండేషన్ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జిగా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు ఆమెకు ఐడెంటిటీ కార్డును కూడా పంపించారు. అనేక సమస్యలపై సుదీర్ఘ పోరాటాలు చేస్తూ బాధితుల పక్షాన అండగా నిలుస్తున్న ఖండవల్లి లక్ష్మి ఇప్పటికే ఎన్నో పదవులు నిర్వహించారు. ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. ఒకపక్క తెలుగుదేశం పార్టీలో ఉంటూ మరోపక్క హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మహిళా చైర్మన్ గా మహిళల పక్షాన ఎన్నో సమస్యలపై పోరాడిన ఆమె సేవలను గుర్తించి జై భీమ్ యూనిటీ ఫౌండేషన్ వారు రాజానగరం నియోజవర్గ ఇన్చార్జిగా ఆమెకు బాధ్యతలు అప్పగించారు. విషయం తెలుసుకున్న పలువురు ప్రముఖులు, రాజానగరం పెద్దలు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు వచ్చే పదవులను బాధ్యతగా భావిస్తానని, ఆ పదవులకు న్యాయం చేస్తానని అన్నారు. అగ్రనాయకత్వం సూచించే నిబంధనలను పాటిస్తూ సంస్థ బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఆమె అన్నారు. ఇంతవరకు తనకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# జడ్పీ హైస్కూల్లో ప్రతిభ చాటిన థామన్ తేజ




**చింతూరు, పెన్ పవర్, ఏప్రిల్ 30:**చింతూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో పల్లపు థామన్ తేజ 600లో 546 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. మన్య ప్రాంతంలో మరో ప్రతిభావంతుడిగా వెలుగొందిన అతని విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు అభినందనలు తెలిపారు. క్రమశిక్షణతో పాటు కృషి చేస్తూ ఈ స్థాయి మార్కులు సాధించడం విశేషమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాలలో బిజీగా ఉండే తండ్రి అయినప్పటికీ, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో విద్యపై దృష్టి సారించి థామన్ తేజ ఈ విజయాన్ని సాధించినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని పాఠశాల సిబ్బంది ఆకాంక్షించారు.

# మానసిక వికలాంగురాలికి పుట్టిన శిశువుకు అండగా జిల్లా అధికారులు

**పాడేరు,పెన్ పవర్, ఎప్రిల్ 30:**అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం నందిపుట్టు గ్రామంలో మానసిక స్థితి సరిగా లేని పేద మహిళకు జన్మించిన ఆడ శిశువును జిల్లా బాలల సంరక్షణ అధికారులు రక్షించారు.

మహిళ కుటుంబ సభ్యుల సమాచారం మేరకు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఆదేశాలతో జిల్లా బాలల సంరక్షణ అధికారి, స్థానిక హుకుంపేట సబ్ ఇన్స్పెక్టర్, చైల్డ్ వెల్ఫేర్ పోలీస్ అధికారులు బాధిత కుటుంబాన్ని సందర్శించారు.

కుటుంబ సభ్యులు మర్రి నాగరాజు, లింగన్న, శ్రీను తమ కుటుంబ దీనస్థితిని వివరిస్తూ ఆర్థిక పరిస్థితులు అత్యంత బలహీనంగా ఉండటంతో శిశువును పెంచడం భారమవుతుందని అధికారులకు విన్నవించారు. మహిళ భర్త మర్రి సంధ్య గత పది సంవత్సరాలుగా మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు.

వెంటనే స్పందించిన అధికారులు 6 రోజుల వయసున్న ఆడ శిశువును జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు, చికిత్స అనంతరం శిశువును జిల్లా శిశుగృహానికి తరలించి తాత్కాలిక సంరక్షణ కల్పించారు.

శిశువు ఆరోగ్యం, రక్షణ మరియు భవిష్యత్తు అవసరాల కోసం మహిళా శిశు సంక్షేమ శాఖ చర్యలు చేపడుతుందని అధికారులు తెలిపారు. చట్ట విరుద్ధమైన దత్తతలు తీసుకోరాదని, చట్టబద్ధమైన దత్తతలు మాత్రమే తీసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు నేరమని అవగాహన కల్పించారు. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు జరిగితే 1098 టోల్ ఫ్రీ నెంబరుకు సంప్రదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం సిబ్బంది, సోషల్ వర్కర్, జిల్లా శిశుగృహ మేనేజర్, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్, స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు.




# కురుపాం లో ఘనంగా గ్రామ దేవత ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు



**కురుపాం,పెన్ పవర్,ఏప్రిల్ 30 :** కురుపాం గ్రామదేవత శ్రీశ్రీశ్రీ పైడిమారమ్మ తల్లి చదును గుడి, నూతన ఆలయ – శిలా విగ్రహం ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఏప్రిల్ 28,29,30 మరియు మే 01 తేదీలు లో అసంఖ్యాక దేవాలయ ప్రతిష్టాపకులు, వేదపండితులు శ్రీ యస్వీ ఎల్ ఎన్ శర్మ యాజీ వీరఘట్టాం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రతిష్ట మహోత్సవం లో భాగంగా మూడవ రోజు పొద్దున్న దంపతులచే పూజా కార్యక్రమం అనంతరం అమ్మవారి విగ్రహం ను ధాన్యాదివాసం లో భాగంగా భక్తులు నూతన వెదురు బుట్టలతో ధాన్యం ను అమ్మవారుకి సమర్పించారు. అమ్మవారికి విగ్రహ దాత కొత్తకోట రవీంద్ర కుమార్ దంపతులు సారె సమర్పించారు ..సాయంత్రం పూజ అనంతరం మహా చండీ హోమము, అమ్మవారికి పుష్పాదివాసం భక్తులు తెచ్చిన పుష్పలను అమ్మవారికి సమర్పించారు. మొదలగు ప్రత్యేక పూజలను అమ్మవారికి వేద పండితులు జరిపించారు. అమ్మవారిని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీరేష్ చంద్రదేవ్ తదితరులు దర్శించుకున్నారు..రాత్రి వినోద కార్యక్రమం లో భాగంగా రోషన్ లాల్ ఆర్కెస్ట్రా ని యువరాజా వీరేష్ చంద్రదేవ్ ఏర్పాటు చేసారు... అలానే 4 వ రోజు అమ్మవారి ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారి నూతన ఆలయం లో భక్తులకు దర్శనం అందిస్తారు.. మధ్యాహ్నం మహా అన్నదానం కార్యక్రమం భక్తులు ఏర్పాటు చేసారు... అమ్మవారి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం తో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది...

# పదవ తరగతి ఫలితాల్లో కాజులూరు ఉన్నత పాఠశాల విద్యార్థుల విజయం







**కాజులూరు, పెన్ పవర్, ఏప్రిల్ 30:**కాజులూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి తెలిపారు. పాఠశాల స్థాయిలోనే కాకుండా మండల స్థాయిలో కూడా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను ఈ పాఠశాల విద్యార్థులే సాధించడం విశేషమని ఆయన పేర్కొన్నారు. పరీక్షల్లో గీసాల తేజ శ్రీ రమ్య 586 మార్కులతో ప్రథమ స్థానం, బొల్లం సాయి వంశీ 575 మార్కులతో ద్వితీయ స్థానం, యాళ్ళ లీలా హారిక 572 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. మొత్తం 153 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 93 శాతం ఉత్తీర్ణతతో 142 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 500 మార్కులకు పైగా సాధించిన వారు 37 మంది ఉన్నారు. గణితంలో ఇద్దరు, సామాజిక శాస్త్రంలో నలుగురు విద్యార్థులు నూటికి నూరు మార్కులు సాధించి ప్రతిభ చాటుకున్నారు. ఫలితాల్లో విఫలమైన 11 మంది విద్యార్థులు నిరుత్సాహపడకుండా మే 25 నుండి ప్రారంభమయ్యే అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సన్నద్ధమై ఉత్తీర్ణులు కావాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు




విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి, మండల విద్యాశాఖాధికారి డేవిడ్, జాన్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెంటపాటి పెద్దరాజు, విద్యాదాత అన్యం శ్రీరామచంద్రమూర్తి, ఫస్ట్ అసిస్టెంట్ చింతా నారాయణమూర్తి, స్టాఫ్ సెక్రటరీ హరినాథ్, ఉపాధ్యాయులు భాస్కర సత్యప్రసాద్, లక్ష్మీకామేశ్వరి, రాజేశ్వరి, షేక్ వల్లీ భాషా తదితరులు అభినందించారు.

# మండలంలో పదవ తరగతి ఫలితాలు






**గండేపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 30**
మండలంలోని 2026 మార్చ్ ౹ాజ పదవ తరగతి పరీక్ష ఫలితాలు గురువారం వెలువడ్డాయి.. మండలంలోని మొత్తం పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్య -550 బాలురు-260
బాలికలు-290
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మొత్తం -424
బాలురు-202
బాలికలు-222
ప్రైవేట్ పాఠశాలల మొత్తం విద్యార్థులు-126
బాలురు-58
బాలికలు-68
మొత్తం ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు-466
బాలురు-213
బాలికలు-253
ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు -342
బాలురు-157
బాలికలు-185
ప్రైవేట్ పాఠశాలల ఉత్తీర్ణత పొందిన మొత్తం విద్యార్థులు-124
బాలురు-56
బాలికలు-68
మొత్తం ఉత్తీర్ణతా శాతం - 85%
ప్రభుత్వ పాఠశాల ఉత్తీర్ణత శాతం-81%
ప్రైవేట్ పాఠశాలలఉత్తీర్ణత శాతం- 98%

మండలంలోని అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు
1ర్) శ్రీకిరణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ - ఖ.సంధ్య-582
2అస)్గానూ సూరంపాలెం-
ు .దేవి ప్రవల్లిక -580 ఛ
సహస్ర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ -చీ. సృజన హారిక-580
3తీస్గానూ సూరంపాలెం- ×.వీ.ఎ. దుర్గా శ్రీ సత్య-579
..ప్రభుత్వ పాఠశాలలో 3తీస -దీ. అంజని -570 స్గానూ మల్లేపల్లి
ప్రైవేటు పాఠశాలలో 3తీస -సహస్ర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్
=.పావని వెంకటలక్ష్మి-574 వచ్చినట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.




# అడ్డతీగల మండలంలో పదో తరగతి పరీక్షల్లో జిల్లా పరిషత్ హై స్కూల్, బేస్ స్కూల్ విజయకేతనం...







**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రియల్ 30:**పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అడ్డతీగల మండలం ఎల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి ,మంచి ఫలితాలు సాధించారు. ఎల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు టి. జ్యోతి 555 మార్కులు సాధించి మండలంలోనే ప్రథమ స్థాయి దక్కించుకున్నారు. పాఠశాల నందు ద్వితీయ స్థాయిలో పూడి. పావని 519 మార్కులుతో తృతీయ స్థాయిలో, జంపన .భవాని పుష్పాంజలి 502 మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత మార్కులు సాధించడం మా ఎల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి, మండలానికి గర్వకారణమని పాఠశాల గెజెటెడ్ ప్రధానోపాధ్యాయులు కె. ఈశ్వరరావు తెలిపారు. ఈ విద్యార్థులు విజయం వెనుక వారి కృషి తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం కీలక పాత్ర పోషించినట్టు పేర్కొన్నారు. పాఠశాల లో ఉపాధ్యాయులు సమయ అనుకూలంగా పాఠ్య బోధనతో పాటు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మోటూకూరి. వెంకటేశ్వర్లు మరియు స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ అంబటి. జ్యోతి పదోతరగతి పాసైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి వీరి విజయానికి విశేషంగా కృషి చేసిన ఉపాధ్యాయులందరికి కృతజ్ఞతలు తెలిపారు. అడ్డతీగల మండలం వేటమామిడి బేస్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు ఇమ్మానియేల్ 577, భార్గవి ప్రియ 561, పార్థు ప్రణీత్ 559 మార్కుల తో నిలిచారు. బేస్ స్కూల్ ఫౌండర్ సందీప్ విద్యార్థులను అభినందించారు. తమ బేస్ స్కూలుకి ఇంతటి విజయాన్ని అందించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సందీప్ శుభాకాంక్షలు తెలియజేశారు.




## ప్రమాణ స్వీకారం చేసిన జి ఆర్ కె



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 30;** ద్వారకాతిరుమల పాలకమండలి కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి గడ్డమణుగు రవికుమార్ ఆలయ ట్రస్టు ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ సౌకర్యార్థం అన్ని విధాల శ్రద్ధ తీసుకుంటానని అన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ తన వంతు కృషి చేస్తానని అన్నారు. జనసేన పార్టీ నుంచి నన్ను నియమించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, ఎంపీ పుట్ట మహేష్ కుమార్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, ఆలయ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్, జనసేన ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, గోపాలపురం నియోజకవర్గం జనసేన ఇన్చార్జి డి సువర్ణ రాజు, జనసేన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## అద్భుత ఫలితాలతో మెరిసిన శ్రీ భాస్కర విద్యానికేతన్ విద్యార్థులు

**100శాతం ఉత్తీర్ణత శ్రీ భాస్కర విద్యానికేతన్లో మెరుగైన బోధనకు ఫలితం**




**చింతూరు, పెన్ పవర్, ఏప్రిల్ 30:** శ్రీభాస్కర విద్యానికేతన్ పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ ఫలితాలతో పాఠశాల పేరు మరింతగా వెలుగులోకి రావడంతో పాటు విద్యార్థుల కృషి అందరి ప్రశంసలు అందుకుంది. విద్యార్థుల ప్రతిభ ఈ విధంగ కొట్ల వర్షిత పద్మశ్రీ 600కు 567 మార్కులు సాధించి చింతూరు డివిజన్ లో రెండో స్థానం, పాఠశాలలో టాప్ స్థానంలో నిలిచింది. బత్తుల జోష్నా శ్రీ 551 మార్కులు సాధించి రెండో స్థానంలో, బత్తుల నవదీప్ 511 మార్కులు సాధించి మూడవ స్థానం లో నిలిచి ఉత్తమ ప్రతిభ కనపరిచారు. ఈ ఫలితాలు పాఠశాలలో ఉన్న నాణ్యమైన బోధనకు నిదర్శనంగా నిలిచాయి. విద్యార్థుల విజయంపై పాఠశాల చైర్మన్ వి. రంగయ్య, డైరెక్టర్ సి.హెచ్. వేణు గోపాల్ రావు, ప్రిన్సిపాల్ వి. రాంబాబు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల కృషిని మెచ్చుకున్నారు. విద్యార్థుల విజయం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల నిర్వహణకు కృతజ్ఞతలు తెలిపారు. చింతూరు ప్రాంత ప్రజలు కూడా ఈ విజయాన్ని అభినందిస్తూ పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. చింతూరు మండలంలోని శ్రీ భాస్కర విద్యానికేతన్ పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి విశేష ప్రతిభ కనబరిచింది.

## పదవ తరగతి ఫలితాల్లో మాంటిస్సోరి ప్రభంజనం



దేవిశెట్టి మధు – 585



రాచపోతుల మేఘన – 586



కత్తిరి సంజన – 578

**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రిల్ 30:**2026 పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మాంటిస్సోరి స్కూల్ విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించారని స్కూల్ కరెస్పాండంట్ వి.వి.అనీష్ తెలిపారు. 600 మార్కులకు రాచపోతుల మేఘన 586 మార్కులు, దేవిశెట్టి మధు 585 మార్కులు, కత్తిరి సంజన 578 మార్కులు సాధించారని తెలిపారు. 22 మంది విద్యార్థులకు 550 మార్కులకు పైగా, 45 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు పొందారని మాంటిస్సోరి స్కూల్ కరెస్పాండంట్ వి.వి.అనీష్ తెలిపారు. పరీక్షలకు హాజరైన 70 మంది విద్యార్థుల్లో 69 మంది ఫస్టుక్లాస్ లో ఉత్తీర్ణులైనారని తెలిపారు. ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు .

## త్వరత్వరగా జరుగుతున్న డ్రైవర్షన్,పనులుపూర్తి చేయండి.

**బి.జె.పి.జిల్లా కార్యదర్శి,బొర్రా కామేశ్వరి**



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రిల్.30:**త్వరత్వరగా అన్నవరంవాగుపైజరుగుతున్న,డ్రైవర్షన్,పనులనుపూర్తి చేయండి. అంటూ గురువారం బిజెపిజిల్లాకార్యదర్శి,బొర్రాకామేశ్వరి,ప్రభుత్వాన్ని కోరారు. వి. ఆర్. పురంమండలంలోఉన్నప్రధానసమస్యపోలవరం,రెండోవదిగా,అన్నవరంవాగుపై,సుమారు76లక్షలనిధులతోనిర్మిస్తున్న,డ్రైవర్షన్,తాతాల్కలిక వంతెన,పనులనుజూన్,నెలకంటేముందుపూర్తిచేసినట్లయితే,ముఖ్యంగామండలప్రజలరాకపోకలకు,అంతరాయంలేకుండాఉంటుందని,నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేయాలని,వర్షాలు వస్తేపనులు,ఆగిపోతాయని,తక్షణమేసంబంధిత, అధికారులు,స్పందించి,డ్రైవర్షన్,పనులనువేగవంతంచేయాలని, బి.జె.పి.జిల్లా కార్యదర్శి,బొర్రాకామేశ్వరి,ఒక ప్రకటనలో కోరారు.

## ఇంచార్జ్ తహసిల్దార్ దుర్గాప్రసాద్ సేవలు ఆదర్శనీయం



**ఉంగుటూరు, పెన్ పవర్ ఏప్రిల్ 30**

ఇంచార్జ్ తహసిల్దారుగా ఎలాంటి మచ్చ లేకుండా అంకితభావంతో ఉద్యోగ నిర్వహణ చేయటం అభినందనీయమని కార్యాలయ ఉద్యోగులు కొనియాడారు.

నిడమర్రు తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్గా, ఇంచార్జ్ ఎమ్మార్వోగా విధులు నిర్వహిస్తూ గురువారం ఉద్యోగ విరమణ చేసిన బొడ్డేపల్లి దుర్గాప్రసాద్ దంపతులను కార్యాలయ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ, దుర్గాప్రసాద్ తన సేవా కాలంలో ప్రజలకు న్యాయం చేయడంలో ముందుండి, కార్యాలయ పరిపాలనలో క్రమశిక్షణతో పనిచేశారని తెలిపారు. ఆయన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

సన్మాన కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొని దుర్గాప్రసాద్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ధర్మ పరిరక్షణే ధ్యేయంగా సేవచేయండి: ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 30:**హిందూధర్మ పరిరక్షణే ధ్యేయంగా పాలకమండలి సభ్యులు భక్తులకు సేవలు అందించాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ద్వారకాతిరుమల నూతన ధర్మకర్తల మండలి పదవీ ప్రమాణస్వీకార మహోత్సవం గురువారం జరిగింది. ఈ పాలకవర్గంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడుకు చెందిన ఉభయగోదావరి జిల్లాల జనసేన వీరమహిళ కోఆర్డినేటర్ కసిరెడ్డి మధులత పాలకమండలి సభ్యురాలిగా పదవీ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వారకాతిరుమల చిన్న తిరుపతిగా ప్రసిద్ధి చెందిందని, వివిధ రాష్ట్రాలు, విదేశాల నుంచి భక్తులు వస్తారని వారికి సులభంగా దైవదర్శనం అయ్యే విధంగా పాలకవర్గం కృషి చేయాలన్నారు. తాను చిన్ననాటి నుంచి వెంకటేశ్వర స్వామి భక్తుడినని, స్వామి ఆశీస్సులతోనే తన జీవితంలో అనేక విజయాలు సాధించానని తెలియజేశారు. హిందువులందరూ వివిధ దేవుళ్ళు, దేవతల ఆశీస్సులతో సాధించిన విజయాలను బహిరంగంగా చెప్పాలని అన్నారు. మతం మారటం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. మతం మారడం అంటే తల్లికి ద్రోహం చేయడంతో సమానమని ఆయన వ్యాఖ్యానించారు. ఫలానా మతంలో చేరితే ప్రయోజనాలు చేకూరుతాయని మోసపూరిత ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. నిత్యజీవితంలో ధర్మాచరణ ద్వారానే సత్ఫలితాలు సాధించే అవకాశం ఉందన్నారు. మత ప్రచార మాయలో పడకుండా ఎవరి మత ధర్మాలను వారు పాటించాలని కోరారు.ప్రస్తుతం దేశంలో హిందూ ధర్మం సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటుందని అన్నారు. హిందూ సనాతన ధర్మ విశిష్టతను నేటి తరానికి అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేవాలయాల పాలకవర్గాలు, ధర్మకర్తలు సనాతన ధర్మ పరిరక్షణకు విశేషంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గంగవరం మండలంలో మే 1 నుంచి జనగణన తొలి దశ ప్రారంభం

**గంగవరం పెన్ పవర్, ఏప్రిల్ 30:** జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా గంగవరం మండలంలో మే 1 నుంచి మే 30 వరకు తొలి దశ జనగణన నిర్వహించనున్నట్లు ఛార్జ్ ఆఫీసర్ ః తహసీల్దార్ సి.హెచ్. శ్రీనివాసరావు, అదనపు ఛార్జ్ ఆఫీసర్ ః ఎంపీడీఓ లక్ష్మణరావు వెల్లడించారు. ఈ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు మండలంలో 41 మంది ఎన్యుమరేటర్లు, 7 మంది సూపర్వైజర్లను నియమించగా, అదనంగా 5 మంది రిజర్వ్ సిబ్బంది సిద్ధంగా ఉంచారు. ఈ సిబ్బందికి ఇప్పటికే అవసరమైన శిక్షణ అందించినట్లు తెలిపారు.నిర్దిష్ట తేదీల్లో మండలంలోని ప్రతి ఇంటికి వెళ్లి గణన చేపట్టనున్న జనగణన సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని అధికారులు కోరారు. సిబ్బంది అడిగే ప్రశ్నలకు సరైన సమాచారం అందించడంతో పాటు, ఇప్పటికే స్వీయ గణన పూర్తి చేసుకున్న వారు తమ స్వీయ గణన ఐడీని చూపించి డేటాను రీవెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు.జనగణన కార్యక్రమానికి ఆటంకం కలిగించే వారిపై, అలాగే విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే సిబ్బందిపై జనగణన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## "ఉద్యాన పంటలలో ప్రధాన తెగుళ్ళు మరియు వ్యాధుల నివారణకు - జీవ నియంత్రణ చర్యలు" శిక్షణ







**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 30.**ప్రకృతిలో ఉండే పోషకాలను, సూక్ష్మజీవులు ద్వారా మొక్కలకు అందించే సేంద్రియ ఎరువుల తయారీను జీవన ఎరువులు అంటారు. సమగ్ర పోషక యాజమాన్యంలో జీవన ఎరువుల ప్రాముఖ్యత ప్రస్తుత కాలంలో అధికం కావలసిన అవసరం ఉంది.

ఈ నేపథ్యంలో, గురువారం వెంకట్రామన్నగూడెం లోని డా. వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం రాష్ట్రంలోని వివిధ కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) లలో పని చేస్తున్న కీటక శాస్త్రవేత్తలకు "ఉద్యాన పంటలలో ప్రధాన తెగుళ్ళు మరియు వ్యాధుల నివారణకు – జీవ నియంత్రణ చర్యలు" అనే అంశం పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం, వెంకట్రామన్న గూడెం, ఉద్యాన పరిశోధనా స్థానం సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆర్థిక సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి, డా కె.ధనుంజయరావు ప్రారంభోపన్యాసం చేస్తూ," ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, రైతులు తమ ఉద్యాన పంటలలో జీవన ఎరువులు వాడటం ద్వారా పెట్టుబడి వ్యయం తగ్గి, నాణ్యమైన దిగుబడితో రైతులకు మంచి ఆదాయం లభిస్తుందని మరియు భూసారం పరిరక్షించబడుతుందనే వాస్తవాలపై రైతులకు క్షేత్రస్థాయిలో తగిన అవగాహన కల్పించాలని, శాస్త్రవేత్తలను కోరారు. రైతులను ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలను మరియు ప్రభుత్వ ఉద్యాన శాఖను అనుసంధానిస్తూ వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయటం, సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించడం జరగాలని యూనివర్సిటీ అధికారులను ఉపకులపతి ఆదేశించారు. అంతేకాక ప్రకృతి వ్యవసాయం ఒక మంచి ప్రత్యామ్నాయమని, ఈ పద్ధతులపై గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఉద్యాన విశ్వవిద్యాలయం నిర్వహిస్తోందని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డా.వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డా.సిహెచ్. రూత్ అధ్యక్షత వహించారు. పరిశోధనా సంచాలకులు డా జి రామానందం, సీనియర్ శాస్త్రవేత్తలు డా.ఎబివి. చలపతిరావు, డా. ఈ.కరుణ శ్రీ , డా.టి.సుశీల , డా.విజ్జి, డా.శేష కిరణ్ పాల్గొన్నారు.

జీవన ఎరువులు ప్రాముఖ్యత పై డా. వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రచురించిన సంచికను ఉప కులపతి డా.కె. ధనుంజయరావు ఆవిష్కరించారు. ఉద్యాన పరిశోధనా స్థానం అధిపతి మరియు సీనియర్ శాస్త్రవేత్త డా. టి. సుశీల వందన సమర్పణ చేశారు.

## పోలవరం జిల్లాలో 76% ఉత్తీర్ణత




ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, ఏప్రిల్ 30:**గురువారం విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల లో పోలవరం జిల్లా 76.29 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఏజెన్సీ డీఈవో వై మల్లేశ్వరరావు తెలిపారు. జిల్లా పరిధిలో గల రంపచోడవరం చింతూరు డివిజన్లో104 పాఠశాల నుండి 4133 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 3153 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన వివరించారు. వీరిలో 1960 మంది ప్రధమ శ్రేణిలోనూ,812 ద్వితీయ శ్రేణిలో,381 తృతీయ శ్రేణిలోనూ ఉత్తీర్ణత సాధించారన్నారు. మండలాల వారీగా ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి. మారేడుమిల్లి 88.79 శాతం, వై రామవరం 88.81 శాతం, అడ్డతీగల82 శాతం, దేవీపట్నం 80 శాతం ,కూనవరం 80 శాతం ,రాజవొ మంగి 78 శాతం ,రంపచోడవరం 76 శాతం ,చింతూరు 74 శాతం ,ఎటపాక 70 శాతం ,వి ఆర్ పురం 64 శాతం ,గంగవరం53 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన వివరించారు.

## న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను బార్ కౌన్సిల్ పోరాటం చేస్తాం.



ఉప్పలపాటి శ్రీనివాసరాజు

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 30.** ఇటీవల జరిగిన బార్ కౌన్సిల్ ఎలక్షన్ లో విజయం సాధించిన ఉప్పలపాటి శ్రీనివాసరాజు తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ కి వచ్చి మర్యాదపూర్వకంగా బార్ అసోసియేషన్ సభ్యులను కలిశారు ఈ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొవ్వూరి అప్పి రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బార్ కౌన్సిల్ సభ్యులు ఉప్పలపాటి శ్రీనివాసరాజు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ వారి వారి సమస్యలను తెలుసుకుని బార్ కౌన్సిల్లో చర్చించి న్యాయవాదులకు ఏ విధమైన సహాయం అందించాలో తగిన తగిన విధంగా సహాయం చేస్తాను అన్నారు అధ్యక్షులు శ్రీ కొవ్వూరి అప్పి రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను బార్ కౌన్సిల్ సభ్య సభ్యుడు దృష్టికి తీసుకెళ్లారు సీనియర్ న్యాయవాది జి. శ్యాం ప్రసాద్ ముఖర్జీ మాట్లాడుతూ ఇటీవల న్యాయవాదులపై జరుగుతున్న దాడులను ఖండించాలని బార్ కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లాలని శ్రీనివాసరాజుకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏ జి పి ఇ. మోషే సీనియర్ న్యాయవాదులు ముత్తా రామారావు కేకే హరనాథ్ డి.ద్వారకానాథ్ డి.యన్. ఎస్ రవి ప్రసాద్ షేక్ బాజీ తదితరులు మాట్లాడారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కంకట శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు జి చంద్రశేఖర్ లేడి రిప్రజెంటేటివ్ వేమన ధనలక్ష్మి. స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ మద్దా శ్రీనుబాబు కార్యవర్గ సభ్యులు డి. సురేష్ కుమార్ బురిడీ శ్రీనివాస్ న్యాయవాదులు కొండేపాటి వెంకటేశ్వరరావు ముళ్ళపూడి శ్రీనివాసరావు మడికే సత్యవాణి. సూర్యమణి ముఖర్జీ. పలువురు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## సమతుల్య ఎరువులు యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమము.







**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 30:**డాక్టర్ వైయస్సార్ విశ్వవిద్యాలయం నందు కృషి విజ్ఞాన కేంద్రం వెంకటరమణ గూడెంలో సమతుల్య ఎరువుల యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ డాక్టర్ సిహెచ్ కిరణ్ కుమార్ అధిపతి కెవికెలోని పలు శిక్షణ వివరాలు, సలహాలు సూచనలు, దిగబడిలో మట్టి యొక్క ప్రాముఖ్యత రైతులకు తెలియజేశారు. డాక్టర్ ఈ రేఖ శాస్త్రవేత్త ఉద్యాన విభాగం సమతుల్య ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. రైతులకు రసాయనకి ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను,జీవన ఎరువులను, పచ్చ రొట్ట ఎరువులు మరియు వర్మీ కంపోస్ట్ వాడుకొనమని సూచించారు. రసాయనిక ఎరువుల వినియోగం వలన మట్టిలో పోషక సమతుల్యత దెబ్బతింటుందని సూచించారు. డాక్టర్ దేవి వరప్రసాద్ రెడ్డి మత్స్యశాఖ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ భూసార పరీక్షలను చేయించుకొని వాటి ఫలితాల ద్వారా ఎరువులను వేయాలని సూచించారు.

వరి పంటలో మరియు పశువుల మేతగా అజోల్లా ప్రాముఖ్యతను ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో 200 మంది రైతులు పాల్గొన్నారు.

## మండల టాపర్ గా హాఫీజా



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 30;** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జీలుగుమిల్లి జడ్పీ హైస్కూల్లో చదివే డి. హాఫీజ 546 మార్కులతో మండల టాపర్ గా నిలిచిందని ఎంఈఓ లు కె శ్రీనివాసరావు, ఎస్ బుచ్చయ్యలు గురువారం తెలిపారు. మండలంలోని 11 ప్రభుత్వ, ప్రైవేటు హైస్కూలలో 337 మంది విద్యార్థు లు పరీక్షలు రాయగా 253 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. 5:43 మార్కులతో ఇద్దరు విద్యార్థులు పి అనిత, సిహెచ్ దేవి శ్రీలు మండలంలోని రెండవ ర్యాంకులో నిలిచారు. వీరు అంకన్నగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదివేవారు. మండల వ్యాప్తంగా 75 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు వారు తెలిపారు.

## పోలవరం లో పదో తరగతి జిల్లా టాపర్స్ వీరే

✷ రాజవొమ్మంగి విద్యార్థిని జిల్లా టాప్







**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఏప్రిల్ 30**: పోలవరం జిల్లాలో పదో తరగతి పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి విశేష ఫలితాలు సాధించారు. జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులతో రాజవొమ్మంగి జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని చప్పా కాంచన సిరి 579 మార్కులు సాధించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది.ఇదే సమయంలో వేటమామిడి హోసన్న పబ్లిక్ స్కూల్‌కు చెందిన అమిత్ ఇమ్మాన్యూల్ 577 మార్కులతో రెండవ స్థానంలో నిలిచాడు. అలాగే ఏటపాక మండలం గొల్లగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన సోయం కళ్యాణి 569 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో మూడవ స్థానాన్ని దక్కించుకుంది.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ప్రతిభాపాటవాలు ప్రదర్శించడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏజెన్సీ డీఈఓ వై. మల్లేశ్వరరావు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.

## జగ్గంపాలెంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**గంగవరం ,పెన్ పవర్, ఏప్రిల్ 30:** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలం జగ్గంపాలెం గ్రామంలో గురువారం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామీణ, అంతర ప్రాంతాల పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి ఆదేశాల మేరకు శ్రీకాంత్, కందుల సాయి, కుంజం రామకృష్ణ దొరల సమన్వయంతో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. వైద్యం కోసం బయటకు వెళ్లలేని లోపలి గ్రామాల ప్రజలకు సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా గంగవరం మండలంలోని పది గ్రామాల్లో ఈ నెలలో శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.జగ్గంపాలెం గ్రామంలో ఎక్స్ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో రోగులకు ఉచితంగా పరీక్షలు చేసి, అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కారం రాధాకృష్ణ, డాక్టర్ షనాయ, జి.ఏ.ఎన్.ఎం చిట్టీ, ఫార్మసిస్ట్ స్వర్ణ, ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బంది నాని, ఆశ వర్కర్లు సత్యవతి, వీరమణి, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.

## 20 మందికి 12,23,652 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 30.**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జి భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) గ్రీవెన్స్ -- ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎర్పాటు చేయడం జరిగింది.ఈ వేదికలో నియోజకవర్గ ప్రజలు మరియు కార్యకర్తల వినతులు, ఫిర్యాదులు, అభ్యర్థనలు స్వీకరించడం. ప్రతి సమస్యకు తగిన పరిష్కారం కోసం వాటికి సంబంధించిన అధికారులతో మాట్లాడి ప్రతి సమస్య తిరేవిధంవ చర్యలు తీసుకోవడం జరిగింది. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.

20 మందికి 12,23,652 రూపాయలు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిమి రవికుమార్, ఆకాశపు స్వామి, ముత్యాల సత్యనారాయణ, పద్మనాభుని మురళి, సబ్నివిసు కృష్ణమోహన్,ఎస్కె బాజీ , నల్లమిల్లి గోపిరెడ్డి, ముప్పిడి రమేష్, ముత్యాల శ్రీనివాస్, కాకర్ల సుభద్ర, దాట్ల జగన్నాథరాజు, పరిమి వీరభద్రరావు, పరిమి సురేష్, అబ్బిన వెంకటరావు, పోనుకుమాటి గంగరాజు, పసలపూడి రాంబాబు, మందాల శ్రీను, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com